విలేఖరులు
కావలెను
రాష్ట్ర వ్యాప్తముగా అన్ని జిల్లా లకు బ్యూరోలు, స్టాఫ్ రిపోర్టర్ లు, నియోజకవర్గ స్థాయి ఇంచార్జ్ లు, మండలముల వారిగా రిపోర్టర్ లు కావలెను.
(అనుభవము కలవారికి ప్రాధాన్యత కలదు)
పూర్తి వివరములకు : 6281086394
సంప్రదించగలరు ఎడిటర్ చల్లా శ్రీకాంత్

రాయల్ జర్నలిజం
RNI : APBIL/2023/86665
ద్విభాషా దినపత్రిక
ROYAL JOURNALISM

గుంటూరు | సంపుటి : 01 | సంచిక : 221 | చీఫ్-ఎడిటర్ : చల్లా శ్రీనివాసరావు | మంగళవారం 10 సెప్టెంబర్ 2024 | పేజీలు : 8 | వెల :రూ 2-00

GUNTUR | VOL-01 | ISSUE - 221 | CHIEF EDITOR : CHALLA SRINIVASA RAO | 10 TUESDAY SEPTEMBER 2024 | PAGES : 8 | Rs :2-00

# ఆ రోజూ.. ఈ రోజూ బస్సులోనే ఉన్నా: చంద్రబాబు

విజయవాడ: గత ఏడాది ఇదే రోజు ఏ ఆధారం లేకుండా అక్రమ కేసులో తనని అరెస్టు చేశారని సీఎం చంద్రబాబు గుర్తు చేశారు. ఆ రోజు ప్రజలంతా తన వెంట నిలిచారని, అంత ఆదరణ చూపిన ప్రజల కోసం జీవితాన్ని అంకితం చేసి పని చేస్తానని చెప్పారు. ఏ పేరుతో పిలిచినా పలుకుతూ వారి మధ్యే ఉండి పని చేస్తానని పునరుద్ఘాటించారు. "ఇవాళ ప్రజలకు కష్టం వస్తే వారి మధ్యలోనే ఉన్నా. ఆ రోజూ..ఈ రోజూ బస్సులోనే ఉన్నా" అని చంద్రబాబు అన్నారు. అధిక వర్షాలు, గత పాలకుల పాపాలు ఇప్పుడు శాపాలుగా మారాయని చంద్రబాబు మండిపడ్డారు. బుడమేరు నుంచి కొల్లేరుకు నీరు వెళ్లకుండా కబ్జాలు చేశారని విమర్శించారు. విజయవాడ వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించిన అనంతరం సీఎం మీడియాతో మాట్లాడారు. ముంపు ప్రాంతాల్లో హెలికాప్టర్లు, డ్రోన్ల ద్వారా అహారం సరఫరా చేశామన్నారు. సర్వశక్తులు ఒడ్డి ప్రజలను కొంతవరకు ఆదుకున్నామని, వరద బాధితులకు అన్ని రకాలుగా అండగా ఉంటామని చెప్పారు."జటిలమైన ఈ సమస్యను సమన్వయంతో పరిష్కరిస్తాం. సర్వస్వం కోల్పోయిన వారికి జతబట్టలు ఇస్తాం. ఆప్కో, ఇతర సంస్థల వద్ద వస్త్రాలు తెచ్చి పంపిణీ చేస్తాం. వైకాపా నేతలు ప్రతి రోజూ మాపై విషం చిమ్ముతున్నారు. అయినా నాకేం ఇబ్బంది లేదు. నాకు 7 లక్షల మంది వరద బాధితుల కష్టాలే కనిపిస్తున్నాయి. వరద ప్రాంతాల్లో వాలంటీర్లు, సచివాలయ సిబ్బందిని వినియోగించాం. 9 రోజుల పాటు చేసిన పనులపై సంతృప్తిగా ఉంది. వరద బాధితులకు మనోధైర్యం ఇవ్వాలన్నదే నా లక్ష్యం. వరద ప్రాంతాల్లోని ఇళ్లలోని వస్తువులన్నీ పాడైపోయాయి. అర్బన్ కంపెనీలతో మాట్లాడి నిపుణులను ఇళ్లకే పంపిస్తున్నాం." అని చంద్రబాబు అన్నారు.

**చిట్టి చేతుల పెద్ద సాయం.. చంద్రబాబు ప్రశంస**

విజయవాడలో వరద బాధితులకు పశ్చిమ గోదావరి జిల్లా పడమర విప్పర్రు గ్రామంలోని శ్రీ విద్యా నికేతన్ పాఠశాల విద్యార్థులు విరాళం ఇచ్చారు. వారి పాకెట్ మనీని విరాళంగా ఇస్తున్న వీడియోను సీఎం చంద్రబాబు ఎక్స్‌లో పోస్ట్ చేశారు. చిట్టిచేతులు పెద్ద సాయం చేశాయంటూ ప్రశంసించారు. ఆ వీడియో తనకు ఎంతో సంతోషాన్ని ఇచ్చిందన్నారు. విద్యార్థులకు ఉన్నత విలువలు నేర్పుతున్న స్కూల్ యాజమాన్యాన్ని సీఎం అభినందించారు. ఆపదలో ఉన్నవారిని ఆదుకోవడం, ఇతరులను గౌరవంగా చూడటం లాంటి లక్షణాలు మానవత్వాన్ని పెంచుతాయని, చిన్నారులను బాధ్యతగల పౌరులుగా తీర్చిదిద్దుతాయని సీఎం అన్నారు.

**బెంగళూరులో కూర్చొని మాపై బురద జల్లుతున్నారు: చంద్రబాబు**



ప్రజల కష్టాలు తీర్చేందుకు సర్వశక్తులు ఒడ్డుతున్నామని ఏపీ సీఎం చంద్రబాబు తెలిపారు. తనతో సహా మంత్రులు, అధికారులు బురదలోనే తిరుగుతున్నారని చెప్పారు. విజయవాడలోని వరద ముంపు ప్రాంతాల్లో సోమవారం చంద్రబాబు పర్యటించారు. కబేళా సెంటర్‌లో వరద బాధితులతో మాట్లాడారు. తొమ్మిది రోజులుగా ప్రజలు పడిన బాధలు వర్ణనాతీతమన్నారు. బుడమేరుకు గండ్లు పడినా గత పాలకులు పట్టించుకోలేదని, బుడమేరు ప్రాంతాన్ని కబ్జా చేశారని విమర్శించారు." ప్రభుత్వానికి ఎన్నో కష్టాలు ఉన్నాయి. రూ.పదిన్నర లక్షల కోట్ల అప్పు చేసి జగన్ గద్దె దిగిపోయారు. వచ్చి ఈ బురదలో తిరిగి ఉంటే చేసిన పాపాలు కొంతయినా పోయేవి. కానీ, బెంగళూరులో కూర్చొని మాపై బురద జల్లుతున్నారు. ఇంత పెద్ద మహా యజ్ఞంలో ఎన్ని సవాళ్లు ఎదురైనా అధిగమించుకుంటూ ముందుకెళ్తున్నాం. వరదల్లో నష్టపోయిన వారిని అన్ని విధాలుగా ఆదుకుంటాం. వారికి ఆదాయం వచ్చే మార్గాలు కల్పిస్తాం"అని సీఎం అన్నారు.

## విజయవాడలో వరదలు.. సీఎం సహాయనిధికి విరివిగా విరాళాలు



విజయవాడ: వరద బాధితులను ఆదుకునేందుకు ప్రజల నుంచి అనూహ్య స్పందన లభిస్తోంది. ముఖ్యమంత్రి సహాయ నిధికి విరివిగా విరాళాలు వస్తున్నాయి. వరద బాధితులకు అందే సహాయక చర్యలను నిత్యం పర్యవేక్షిస్తూ 9 రోజులుగా విజయవాడ కలెక్టరేట్‌లోనే ఉంటున్న ముఖ్యమంత్రి చంద్రబాబును కలిసి పలువురు విరాళాల చెక్కులను అందజేశారు. వరదలతో తీవ్రంగా నష్టపోయిన బాధితులను తిరిగి సాధారణ స్థితికి చేర్చేందుకు తమ వంతు సహకారం అందిస్తున్న వారికి సీఎం కృతజ్ఞతలు తెలిపారు. విశాఖపట్నానికి చెందిన జీఎమ్ఆర్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ చల్లా ప్రసన్న, సీఈఓ మనోమేరాయ్ రూ.2.5 కోట్లు, ఏఐజీ హాస్పిటల్స్ ఛైర్మన్ డాక్టర్ డి.నాగేశ్వరరెడ్డి రూ.1 కోటి, వెల్ జాన్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ అధినేత వెలమాటి జనార్ధన్ రావు రూ.1 కోటి చెక్కులను సీఎంకు అందించారు. మెప్మా తరపున తేజ్ భరత్ రూ.1 కోటి, ప్రసాద్ సీడ్స్ అధినేత ప్రసాద్ రూ.50 లక్షలు, తణుకు ఎమ్మెల్యే అరిమిల్లి రాధాకృష్ణ ఆధ్వర్యంలో సింగపూర్ ప్రవాస తెలుగువారు రూ.17.5 లక్షలు, సిద్ధార్థ మెడికల్ కాలేజీ పూర్వవిద్యార్థి డాక్టర్ అమ్మన్న రూ.15 లక్షలు, పాతపట్నం ఎమ్మెల్యే మామిడి గోవిందరావు రూ.10 లక్షలు, ఎన్ఆర్ఐలు సురేష్ మానుకొండ, ఉప్పు వినోద్ బాబు, వరదా అమర్ రూ.10 లక్షలు అందించారు. ఏపీ ప్రభుత్వ డాక్టర్స్ అసోసియేషన్ నుంచి డాక్టర్ ఐ.బాబ్జి శ్యామ్ కుమార్ రూ.6 లక్షలు, బెస్ట్ ఆగ్రో లైఫ్ లిమిటెడ్ యాజమాన్యం సూర్యదేవరబాబు-వెంకట రమా ప్రసాద్ రూ.5 లక్షలు, వల్లూరి రవీంద్రనాథ్, తేజ్ రూ.5 లక్షలు, మండపేట రైస్ మిల్లర్స్ తరపున రూ.5 లక్షలు, ఛాంబర్ ఆఫ్ కామర్స్ తరపున రూ.1.5 లక్షలు, రోటరీ క్లబ్ తరపున రూ.75 వేలకు సంబంధించిన చెక్కులను ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు అందించారు. మాజీ ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్ రూ.5 లక్షలు, ది అలమూరు తాలూకా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ తరపున రూ.5 లక్షల చెక్కులను సీఎంకు అందజేశారు. తెలుగునాడు ఉపాధ్యాయ సంఘం రూ.4 లక్షలు, టి.సతీశ్ రూ.3 లక్షలు, పాలడుగు పార్వతిదేవి రూ.3 లక్షలు, ప్రసాద్ నాయుడు రూ.2,00,116, గాంధీ రూ.2 లక్షల 16వేలు, కొత్తపల్లి గాంధీ రూ.1 లక్ష, కెవిఎస్వీ ప్రసాద్ రూ.1 లక్ష, యలమంచిలి విమలాబాయ్ రూ.1 లక్ష, తోటకూర రాజారత్నం బాబు రూ.1 లక్ష, టి.కిషోర్ కుమార్ రూ.1,11,116 లు అందించారు. గారపాటి శ్రీలక్ష్మీ రూ.1 లక్ష, పులి వెంకటేశ్వర్లు రూ.1 లక్ష, కె.ప్రభాకర్ రావు రూ.75 వేలు, కరణం పద్మజ బంగారపు ఉంగరం, దివ్యాంగుడు వి.బాబూరావు రూ.50 వేలు, కరుసల శైలజా రూ.50 వేలు, ఏ.బాలాజీ ప్రసాద్ రూ. 50 వేలు, జీఎన్.బీ.వీ.ప్రసాద్ రావు రూ.50 వేలు, చలసాని సుబ్బారావు రూ.40 వేలు, భార్గవి రూ.32 వేలు, జి.సాంబశివరావు రూ.10 వేలు, ఆర్.రాధాకృష్ణ రూ.10 వేలు విరాళంగా ఇచ్చారు.

## 'రాజకీయాలు ఆమె వ్యక్తిగత నిర్ణయమే కానీ'..: మహావీర్ ఫొగాట్



చండీగఢ్: భారత స్టార్ రెజ్లర్ వినేశ్ ఫొగాట్ రాజకీయాల్లోకి ప్రవేశించడంపై ఆమె పెద్దనాన్న మహవీర్ ఫొగాట్ తాజాగా స్పందించారు. ఆమె తీసుకున్న నిర్ణయంపై అభ్యంతరం వ్యక్తం చేశారు. తాను మరోసారి ఒలింపిక్స్‌కు వెళ్లడంపై దృష్టి సారిస్తే బాగుండేదని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఓ జాతీయ మీడియా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. 'పిల్లలు వారి సొంత నిర్ణయాలు తీసుకోవడమనేది పూర్తిగా వారిపై ఆధారపడి ఉంటుంది. వారిని పెంచి పోషించడమే మా కర్తవ్యం. వినేశ్ మరోసారి ఒలింపిక్స్‌కు వెళ్లే ప్రయత్నం చేస్తే బాగుండేంది. ఆమె రాజకీయాల్లోకి రావడంపై అభ్యంతరం వ్యక్తం చేస్తున్నాను. 2028లో జరగనున్న ఒలింపిక్స్‌లో పాల్గొని దేశానికి స్వర్ణం సాధించాలని కోరుకుంటున్నా. వినేశ్ తన లక్ష్యంపై దృష్టి పెట్టాలని ఆశిస్తున్నా" అని మహవీర్ తన అభిప్రాయం వ్యక్తం చేశారు. కాగా.. అధిక బరువు కారణంగా అనర్హత వేటు పడటంతో స్టార్ రెజ్లర్ వినేశ్ ఫొగాట్ ఒలింపిక్స్ కల చెదిరింది. దాంతో ఆమె భవిష్యత్తు ప్రయాణంపై సర్వత్రా ఆసక్తి నెలకొన్న తరుణంలో ఈ పరిణామం చోటు చేసుకుంది. వినేశ్ ఫొగాట్, బజరంగ్ పునియా ఇటీవల కాంగ్రెస్ కండువా కప్పుకున్న సంగతి తెలిసిందే. అంతకుముందు భారత రైల్వేలో తమ ఉద్యోగాలకు వినేశ్, పునియా రాజీనామా చేశారు. హరియాణా అసెంబ్లీ ఎన్నికల సమీపిస్తున్న వేళ ఈ కీలక పరిణామం చోటు చేసుకుంది. జులానా స్థానం నుంచి వినేశ్‌ను హస్తం పార్టీ పోటీకి దింపింది. అక్టోబరులో ఈ ఎన్నికలు జరగనున్నాయి. గత హరియాణా అసెంబ్లీ ఎన్నికలకు ముందు వినేశ్ సోదరి బబితా 2019లో భాజపా లో చేరిన సంగతి తెలిసిందే. కానీ, నాడు ఆమె ఓటమి పాలయ్యారు. తాజాగా వినేశ్ రాజకీయాల్లోకి అరంగ్రేటం చేయడంపై మహవీర్ ఫొగాట్ ఈ వ్యాఖ్యలు చేశారు.

## ఇజ్రాయెల్-హమాస్ యుద్ధం.. ఆ విషయంలో జోక్యం చేసుకోలేం



దిల్లీ: ఇజ్రాయెల్-హమాస్ మధ్య జరుగుతోన్న యుద్ధానికి సంబంధించిన అంశంపై దాఖలైన పిటిషన్‌ను సోమవారం సుప్రీంకోర్టు కొట్టివేసింది. ఇజ్రాయెల్‌కు భారత్ ఆయుధాలు, మిలిటరీ పరికరాల ఎగుమతిని నిలిపివేయాలని కేంద్రాన్ని ఆదేశించాలని కోరుతూ కోర్టులో వ్యాజ్యం దాఖలైంది. దేశవిదేశాంగ విధానపరమైన నిర్ణయాల్లో తాము జోక్యం చేసుకోలేమని వెల్లడించింది. ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్ నేతృత్వంలోని ధర్మాసనం ఈ మేరకు వ్యాఖ్యానించింది. ఈ విధంగా ఆదేశిస్తే.. ఆయుధాల ఎగుమతిలో భాగమైన సంస్థలు ఒప్పందాల ఉల్లంఘించాయంటూ దావాలను ఎదుర్కొనే ప్రమాదం ఉంటుందని, అందుకే ఆ సంస్థలను నిలువరించలేమని కోర్టు పేర్కొంది. ఇలాంటి విషయాలు విదేశాంగ విధానంపై ప్రభావం చూపుతాయని వ్యాఖ్యానించింది. అశోక్ కుమార్ శర్మ, మరికొందరు వ్యక్తుల తరపున సీనియర్ న్యాయవాది ప్రశాంత్ భూషణ్ ఈ పిల్ వేశారు. ఇజ్రాయెల్‌కు ఆయుధాలు సరఫరా చేసే భారతీయ సంస్థల లైసెన్సు రద్దు చేసేలా కేంద్రాన్ని ఆదేశించాలని అందులో పేర్కొన్నారు. గత ఏడాది అక్టోబర్ 7న హమాస్ దాడి చేయడంతో ప్రతీకారంగా ఇజ్రాయెల్ మొదలుపెట్టిన పోరు అంతర్జాతీయంగా తీవ్ర ప్రభావాన్ని చూపుతోంది. గాజాలో రెండు వర్గాల మధ్య జరుగుతోన్న ఈ యుద్ధంలో 40వేల మందికిపైగా పాలస్తీనా వాసులు ప్రాణాలు కోల్పోయారని స్థానిక ఆరోగ్య విభాగం వెల్లడించింది. హమాస్ దాడిని ఖండించిన భారత్.. చర్చల ద్వారా సమస్యను పరిష్కరించుకోవాలని రెండు వర్గాలకు సూచిస్తోంది. అలాగే కాల్పుల విరమణ ఒప్పందం ఆలస్యమవుతుండటం, ఇటీవల ఆరుగురు బందీలు మృతి చెందడంపై తీవ్ర ఆందోళన వ్యక్తమవుతోంది. చర్చలు ఫలప్రదం కావడానికి తగిన ప్రయత్నాలను నెతన్యాహు చేయడం లేదన్న కోణంలో అధ్యక్షుడు జో బైడెన్ ఇటీవల వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే.

## గండ్లు పూడ్చిన చోట కట్ట ఎత్తు పెంచే పనులు వేగవంతం చేశాం: నారా లోకేశ



అమరావతి : బుడమేరుకు వస్తున్న వరద ఉధృతిపై మంత్రి నారా లోకేశ్ ఎప్పటికప్పుడు అధికారులతో సమీక్ష నిర్వహిస్తున్నారు. జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడుతో సమన్వయం చేసుకుంటూ పనులు మరింత వేగవంతమయ్యేలా లోకేశ్ చర్యలు చేపట్టారు. యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టడంతో గండ్లు పడిన చోట సీపేజ్ లీకేజీ 500 క్యూసెక్కుల నుంచి 200 క్యూసెక్కులకు వరద నీరు తగ్గిందన్నారు. పూర్తి స్థాయిలో లీకేజీని అరికట్టేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. మంత్రి లోకేశ్ ఆదేశాలతో లీకేజీని అరికట్టేందుకు జియో మెంబ్రేన్ షీట్ వినియోగిస్తున్నారు. సాయంత్రానికి పూర్తి స్థాయిలో లీకేజీని అరికట్టేందుకు చర్యలు చేపట్టారు. వస్తున్న వరదను అంచనా వేస్తూ గండ్లు పూడ్చిన చోట కట్ట ఎత్తు పెంచే పనులు వేగవంతం చేశారు. ఇప్పటికే గండ్లు పడిన చోట 5.7 మీటర్ల ఎత్తు పెంపును చేపట్టగా.. మరో 0.3 మీటర్ల ఎత్తుకు పెంచితే ప్రస్తుత కట్ట స్థాయికి పనులు పూర్తి అవుతాయి. ఎప్పటికప్పుడు బుడమేరు వద్ద జరుగుతున్న పనులను డ్రోన్ ద్వారా పర్యవేక్షిస్తూ పనులను వేగవంతం చేయడానికి వివిధ శాఖల అధికారులతో లోకేశ్ సంప్రదింపులు జరుపుతున్నారు. మరోపక్క వరద బాధితులకు అందుతున్న సహాయం, నష్ట పరిహారం అంచనాలపై మంత్రి ప్రత్యేక దృష్టి సారించారు. ఇతర శాఖల మంత్రులతో సమన్వయం చేసుకుంటూ నష్ట పరిహార అంచనా పక్కాగా నిర్వహించేందుకు చర్యలు చేపట్టారు. మొత్తం 36 మంది ప్రజాప్రతినిధులను నష్టం అంచనా పర్యవేక్షణకు నియమించారు.

## వైకాపా పాపానికి విజయవాడ మునిగింది : మంత్రి కొల్లు




విజయవాడ: తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబును అరెస్టు చేసి నేటికి సరిగ్గా ఏడాది అయ్యిందని మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. చంద్రబాబును అక్రమంగా అరెస్ట్ చేస్తే, ప్రజలు కన్నీళ్లు పెట్టుకున్నారని గుర్తుచేశారు. ఇప్పుడు ప్రజల కన్నీళు చూడకూడదని చంద్రబాబు కష్టపడుతున్నారని చెప్పారు. "నాడు ప్రజల తరఫున పోరాడుతూ బస్సులో ఉన్నారు. ప్రజల కన్నీళ్లు తుడవడానికి ఇప్పుడూ బస్సులోనే ఉన్నారు. బుడమేరు కట్ట మీద మట్టి దోచుకెళ్లారు. వైకాపా చేసిన పాపానికి విజయవాడ మునిగిపోయింది. పడవలు తెచ్చి ప్రకాశం బ్యారేజీని దెబ్బతీసే ప్రయత్నం చేశారు. 9 రోజులుగా చంద్రబాబు కలెక్టరేట్‌లోనే ఉండి.. కేంద్ర మంత్రులను పిలిపించుకుని వరద కష్టాలు, నష్టాలను వారికి వివరించారు." అని రవీంద్ర అన్నారు. చంద్రబాబు అరెస్టు జరిగి నేటికి ఏడాది అని ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు ఆవేదన వ్యక్తంచేశారు. ఆయన్ని తప్పుడు కేసులతో అరెస్ట్ చేశారని మండిపడ్డారు. ఆ రోజు వార్తలో హెడ్‌లైన్ అయిందేమోకానీ, ప్రజలు నాటి అధికార వైకాపాని నామరూపాల్లేకుండా చేశారని అన్నారు. జగన్ అమరావతి మీదే కాదు, బెజవాడ మీద కూడా పగబట్టారని దుయ్యబట్టారు. రుషికొండపై సమీక్ష చేసిన జగన్.. బుడమేరు మీద సమీక్ష చేసి ఉంటే ఇవాళ ఈ పరిస్థితి వచ్చి ఉండేది కాదని ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్, వైకాపా నేతలు చంద్రబాబును చూసి నేర్చుకోవాలని హితవు పలికారు.

## బీమాపై జీఎస్టీ తగ్గింపు నిర్ణయం.. తదుపరి భేటీలోనే!



దిల్లీ: జీవిత, ఆరోగ్య బీమాపై జీఎస్టీ తగ్గింపుపై జీఎస్టీ కౌన్సిల్‌లో నిర్ణయం వాయిదా పడింది. ప్రస్తుతం ఉన్న 18 శాతం జీఎస్టీని తగ్గించేందుకు మండలిలో ఏకాభిప్రాయం కుదిరినప్పటికీ..తదుపరి భేటీలో దీనిపై నిర్ణయం వెలువడే అవకాశం ఉంది. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ నేతృత్వంలో జరిగిన 54వ జీఎస్టీ కౌన్సిల్ సమావేశంలో దీనిపై విస్తృత చర్చ జరిగింది. జీవిత, ఆరోగ్య, రీ ఇన్సూరెన్స్ ప్రీమియంలపై జీఎస్టీ తగ్గింపు వల్ల కలిగే లాభనష్టాలను ఫిట్‌మెంట్ కమిటీ కౌన్సిల్ ముందుంచింది. ఈ క్రమంలో సమావేశంలో ఏకాభిప్రాయం కుదిరినప్పటికీ.. తదుపరి భేటీలో దీనిపై నిర్ణయం వెలువడనుందని సంబంధిత వర్గాలు తెలిపాయి. అలాగే, ఆధ్యాత్మిక ప్రదేశాల్లో హెలికాప్టర్ సేవలపై జీఎస్టీని 18 శాతం నుంచి 5 శాతానికి తగ్గిస్తూ కౌన్సిల్ నిర్ణయం తీసుకుందని సమాచారం. కౌన్సిల్ భేటీ అనంతరం పూర్తి వివరాలు వెల్లడి కానున్నాయి.

# ఎడిటోరియల్

## జగమంతా దగా చేసినా

పెద్దగా ఏమీ మార్పు ఉండదు. తెల్లవారి టీకొట్టు దగ్గర పెద్దమనిషి ఎప్పటిలాగే న్యూస్‌పేపర్‌ని మడతపెట్టి చదువుతుంటాడు. పిల్లల్ని తీసుకెళ్లే స్కూల్‌బస్ వారిని గోలగోలగా మోసుకెళుతూ ఉంటుంది.సూర్యుడు ప్రసరింప చేస్తున్న ఎండ జామచెట్టుపై పడి కింద నీడను పరుస్తూ ఉంటుంది. చెరువులో నీళ్లు అదే నిమ్మళంతో ఉంటాయి. లీవులున్నా పెట్టలేని ఉద్యోగాల హాజరీకి అందరూ తయారవుతూ ఉంటారు.వారికై వంటగదుల్లో సాగే ఇల్లాళ్ల హడావిడి ఏమీ మారదు. ఢిల్లీలో తెల్లవారుతుంది. ముంబైలో తెల్లవారుతుంది. పాలకులు పట్టు పరుపుల మీద నుంచి లేచి పనుల్లో పడతారు. సకల మానవ జీవన వ్యాపారాలకు చీమైనా కుట్టదు. కబురు తెలిసిన కొందరు ఆత్మీయులు కూడా 'తొందరగా టిఫెను పెట్టు. తినేసి వెళతాను' అనే బయలుదేరుతారు. మీరు ఆత్మహత్య చేసుకుని మరణించారు. అది మీకూ మీ ఇంటికీ. మిగిలిన లోకానికి ఏంటట?ఆత్మహత్య చేసుకుని మరణించిన రైతుకు ఏ శిక్షా విధించలేక 'పోయి నీ కుటుంబం ఎలా ఉందో చూసిరా' అని పంపిస్తాడు దేవుడు– అదే శిక్షగా. చేసిన అప్పుకు ఎద్దు జమ అయితే పొలంలో భార్యే ఎద్దులా కష్టపడుతూ ఉంటుంది. బడికెళ్లాల్సిన కూతురు తల్లికి సాయం చేస్తూ 'మా... అందుకే నిన్ను నాన్న తిడతాండె. చూడు... పడిన చోట నాలుగైదు ఇత్తనాలు పడినాయి. లేనిచోట్ల లేనే లేవు.ఇట్లైనా ఇత్తనమేసేది' అని తండ్రిని తలుచుకుంటూ ఆరిందాలా గద్దిస్తూ ఉంటుంది. భర్త గుర్తొచ్చిన తల్లి బొరుమని పొలంలో కూలబడుతుంది. గాలిరూపంలో ఉన్న రైతు అది చూసి ఎంత లబలబలాడినా ఏమొస్తుంది– ప్రాణమే వదులుకొని వచ్చేసినాక. బండి నారాయణ స్వామి కథ 'రంకె' ఇది.మొన్న హైదరాబాద్‌లో ఒక తండ్రి– చిన్న టీకొట్టు నడుపుకునే తండ్రి– స్కూలుకెళ్లకుండా హఠం చేస్తున్న పిల్లల్ని కొట్టి, ఎందుకు కొట్టానా అని తీవ్రమైన కలతతో ఆత్మహత్య చేసుకున్నాడు. ఇప్పుడా పిల్లలకు స్కూలుకు వెళ్లమని చెప్పే తండ్రి లేడు. స్కూల్ ఫీజు కట్టే తండ్రి లేడు.ఏ రాత్రో కొట్టు కట్టేసి ఇల్లు చేరి నిద్రపోతున్న పిల్లల్ని చూసి భార్యతో 'నిద్రపోయారా పిల్లలూ' అనడుగుతూ ప్రేమగా వారి తలను నిమిరే తండ్రి లేడు. ఖాళీ టీకొట్టు ఉంది. దాని ముందు ట్రాఫిక్కు ఏమెరగనట్టుగా ఉంది. ఇరుగు పొరుగు షాపులలో బేరాలు యథావిధిగా జరుగుతూనే ఉన్నాయి. అతడు లేడు. అతనికీ– ఇంటికీ.మృత్యువుకు మోహగుణం ఉంటుంది. 'నా పరిష్వంగంలోకిరా విముక్తి సుఖం ఇస్తాను' అని పిలుస్తూ ఉంటుంది. అందుకోసం అది సముద్రంలోని నీలి కెరటాలకు మరింత నీలిమ ఇస్తుంది. నది ప్రవాహానికి మరింత చిక్కదనం ఇస్తుంది.దూకే వరకు బావినీళ్లను మెరుపు అద్దంలా మారుస్తుంది. పురుగుల మందుకు ఎంత రుచి ఇస్తుందో. ధగధగమని మండే మంటకు మంచుకంటే చల్లనైన గుణం ఉంటుందనే ప్రలోభం కలిగిస్తుంది. ఒక్క మృత్యువు. వేయి ఆకర్షణలు. కాని జీవితానికి వేయిన్నొక్కటి. ఆ ఒక్కటికై బతకాలి.'మృత్యువా... నీవొక అందమైన కవితా పంక్తివి. నిను కలుస్తాననే వాగ్దానాన్ని మరువను' అంటాడు 'ఆనంద్' సినిమాలో రాజేష్ ఖన్నా. జీవితం అంటే ఏమిటి? చనిపోవడానికి ముందు దొరికే కాసింత సమయం. కేన్సర్ డయాగ్నసిస్ అయ్యి రెండు మూడు నెలల్లో పోతానని తెలిశాక ఆనంద్ ప్రతి నిమిషం జీవించడానికి ఉబలాటపడతాడు.తెలిసినవారినీ తెలియనివారినీ తన అభిమానంలో ముంచెత్తుతాడు. బతికేది కాసిన్ని రోజులే అయినా గాఢంగా ఎన్నటికీ మరువనంతగా ముద్రలేసి వెళతాడు. చావు ఎప్పుడో తెలిసిన అతడే, జబ్బు మనిషి అతడే అలా బతికితే ఇవాళ్టికి అంతా బాగున్న మనం ఎలా బతకాలి?అవునండీ. భార్యాభర్తల మధ్య కీచులాటలు వస్తాయి. డబ్బుల కటాకటీ ఉంటుంది. బాస్ నరకం చూపుతుంటాడు. స్నేహితులు ద్రోహం చేస్తారు. బంధువులు వంచిస్తారు. సొంత తోబుట్టువులు ఊహించని నొప్పి కలిగిస్తారు. అనారోగ్యాలు ఉంటాయి. పంటల్లో నష్టం వస్తుంది. అయితే? చనిపోవడమేనా? ఇవాళ్టిని ఇవాళ్టితో ముగించడమేనా? ఎవరు ఇచ్చారు ఈ హక్కు? ఎవరి ఆమోదంతో తీసుకున్నారు ఈ నిర్ణయం? 'ఆత్మహత్య మహాపాతకం' అంది హిందూ ధర్మం.'ఏ ఆయుధంతో ఆత్మహత్య చేసుకున్నాడో అదే ఆయుధంతో పైన దండింపబడతాడు' అంది ఇస్లాం ధర్మం. బతికి ఉండగా బతకడానికి చేసిన అన్ని తప్పొప్పులకైనా కన్సిడరేషన్ ఉందిగాని ఆత్మహత్య చేసుకుంటే నేరుగా నరకానికే. చచ్చాక సుఖపడదామనుకునే వారికి పైన ఎన్ని చచ్చే చావులు ఉన్నాయో ఏం తెలుసు? దాని బదులు బతకొచ్చుగా హాయిగా? ఏమిటి... పరువు పోయిందా... చచ్చిపోతారా? మన పరువును ఎంచేంత పరువు ఈ సమాజానికి ఉందంటారా ఇప్పుడు?'మనసు కాస్త కలత పడితే మందు ఇమ్మని మరణాన్ని అడగకు' అన్నాడు సిరివెన్నెల. సెప్టెంబర్ 10– ప్రపంచ ఆత్మహత్యల నివారణ దినోత్సవం. అసలు ఈ పేరే సరి కాదు. దీనిని 'ప్రపంచ జీవన కాంక్షా దినోత్సవం' అని మార్చాలి. జీవనకాంక్ష... ఇదే కావాల్సింది. ఎవరూ కష్టాలకు మినహాయింపు కాదు. ఎవరినీ సవాళ్లు ఒదిలిపెట్టవు. ఉక్కిరిబిక్కిరి అయ్యే క్షణాల వాయిదాలవారీ పంపకమే జీవితం. ఇది అందరికీ తెలుసు.అందుకే అర్థంతరంగా మరణించిన వారికి గౌరవం లేదు. 'ఏం.. మేం బతకట్లేదా.. చచ్చేం సాధించాలి గనక' అనుకుంటారు. అందుకే ఓడినా సరే బతికి తీరాలి. సినారె అంటాడు– 'జగమంతా దగా చేసినా చివురంత ఆశను చూడు... గోరంత దీపం కొండంత వెలుగు... చివురంత ఆశ జగమంత వెలుగు'. ఏం మహాశయా... బతికేద్దామా? బతుకుదాం లేద్దూ!

# ప్రజల సమస్యల పరిష్కారానికి అధికారులు జవాబుదారీతనంతో పనిచేయాలి




బాపట్ల ,సెప్టెంబర్ 09 (రాయల్ జర్నలిజం) ప్రజల సమస్యల పరిష్కారానికి అధికారులు జవాబుదారీతనంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు.ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం సోమవారం స్థానిక కలెక్టరేట్ లో జరిగింది. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు తమ సమస్యల పరిష్కరించాలని కలెక్టర్ కు వినతి పత్రం ద్వారా విన్నవించారు. తన పరిధిలోని వాటికి ఆయన తక్షణమే పరిష్కార మార్గం చెప్పారు. ఇటీవల జిల్లా సంయుక్త కలెక్టర్ గా నియమితులైన ప్రకార్ జైన్ ను జిల్లా అధికారులందరికీ కలెక్టర్ పరిచయం చేశారు. వరద విపత్తు నిర్వహణలో జిల్లా సంయుక్త కలెక్టర్ తో పాటు జిల్లా అధికారులంతా తమ విధులను సమర్థంగా నిర్వహించారని ప్రశంసించారు. ప్రజల నుంచి వచ్చిన అర్జీలను గడువులోగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. ప్రతిరోజు ఆన్ లైన్ లో వచ్చిన పి జి ఆర్ ఎస్ అర్జీలను పరిశీలించాలన్నారు. పి జి ఆర్ఎస్ పై మండల, గ్రామ స్థాయి అధికారులు, ఉద్యోగులకు ప్రత్యేక శిక్షణ ఇవ్వాలన్నారు. హెూఅధికారులు నిర్లిప్తంగా ఉండడం ద్వారానే కొన్ని అర్జీలు పునరావృతం అవుతున్నాయన్నారు. ఇప్పటికే 78 అర్జీలు పునరావృతం అయ్యాయన్నారు. అర్జీలు పెండింగ్లో ఉండరాదని ఆదేశించారు.వరద విపత్తు ఎదుర్కోవడానికి జిల్లా, మండల, గ్రామ స్థాయి అధికారులంతా కంటిమీద కునుకు లేకుండా పనిచేశారని జిల్లా కలెక్టర్ వెంకట మురళి చెప్పారు. అధికారులంతా చిత్తశుద్ధితో పనిచేయడం ద్వారా లంక గ్రామాలలో ఒక మరణం నమోదు కాలేదని తెలిపారు. శతాబ్ద కాలం తర్వాత 11.50 లక్షల క్యూసెక్కుల వరద నీరు ప్రవహించినప్పటికీ అందరూ సమన్వయంతో పనిచేశారన్నారు. ప్రజల ప్రాణ, జీవాల నష్టం లేకుండా చర్యలు తీసుకోగలిగామన్నారు. విద్యుత్, తాగునీరు, రహదారుల పునరుద్ధరణకు అధికారులు విశేషంగా కృషి చేశారన్నారు. విస్తృతంగా వరద నీరు ప్రవహిస్తున్న సమయంలో గుండెపోటు వచ్చిన వ్యక్తిని, పక్షవాతం వచ్చిన వ్యక్తిని, గర్భిణీ మహిళను, పాము కాటు వేసిన వ్యక్తిని ప్రాణాలతో కాపాడామని తెలిపారు. యుద్ధప్రాతిపదికన సహాయక చర్యలు తీసుకోవడం పై ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి సిహెచ్ సత్తిబాబు, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలి

### సిపిఐ డి హెచ్ పి ఎస్ డిమాండ్



రాయల్ జర్నలిజం (గుర్రంకొండ )సెప్టెంబర్ 9: దళితుడైన బుడ్డపల్లి కదిరయ్య కు ప్రభుత్వం మంజూరు చేసిన డీకేటీ భూమిని ఆక్రమించిన అగ్రవర్ణాలపై ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేస్తూ, బాధిత దళిత కుటుంబ సభ్యులతో కలిసి, భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ జిల్లా కార్యదర్శి పిఎల్ నరసింహులు, దళిత హక్కుల పోరాట సమితి డి హెచ్ పి ఎస్ జిల్లా కార్యదర్శి మండెం సుధీర్ కుమార్ లు అన్నమయ్య జిల్లా ఇన్చార్జి డిఆర్ఓ రంగస్వామి, జిల్లా పోలీసు కార్యాలయం లో స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ గారికి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గుర్రంకొండ మండలం, గుర్రంకొండ టౌన్ పాత ఇందిరమ్మ కాలనీకి చెందిన బుడ్డపల్లి కదిరయ్య కు 1961లో గుర్రంకొండ గ్రామ పొలంలో సర్వేనెంబర్ 522/3 నందు ఎకరా నాలుగు సెంట్లు విస్తీర్ణం గల ప్రభుత్వ భూమిని డీకేటి పట్టా గా మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. అయితే కదిరయ్య కుటుంబీకులను భూమి వద్దకు రానీయకుండా గుర్రం కొండకు చెందిన రహంతుల్లా బెదిరించడం జరిగిందని తెలిపారు. బాధిత దళిత కుటుంబ సభ్యులు అన్నమయ్య జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేయగా, విచారించిన అప్పటి గుర్రంకొండ తహసిల్దారు రికార్డులన్నీ దళితుడైన కదిరయ్య పేరట ఉన్నాయని నిర్ధారించడం జరిగిందని తెలిపారు. ఈ క్రమంలో రహమతుల్లా నకిలీ డాక్యుమెంట్లతో హైకోర్టులో కేసు వేయగా, హైకోర్టు కేసును డిస్పోస్ చేయడం కూడా జరిగిందని తెలిపారు. అనంతరం ఎలాగైనా సరే భూమి ని దళితులకు దక్కనీయకుండా చేయాలని, దురుద్దేశంతో ఎన్నికల కోడ్ ను ఆసరాగా చేసుకుని, రహమతుల్లా కుటుంబీకులు అక్రమంగా, దౌర్జన్యంగా దళితులకు చెందిన భూమిని చదును చేసి, టమోటా పంటను పెట్టి ఆక్రమించుకోవడం జరిగిందని తెలిపారు. కావున దళితుల సాగు భూమిని దౌర్జన్యంగా ఆక్రమించి సాగు చేయడమే కాకుండా, దళితులను చంపుతామని బెదిరింపులకు పాల్పడుతున్న రహంతుల్లా కుటుంబీకులపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులను నమోదు చేసి, కఠినంగా శిక్షించాలని అధికారులను విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు. విచారించి తగిన చర్యలు తీసుకుని బాధిత దళితులకు న్యాయం చేస్తామని అధికారులు హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో దళిత కుటుంబ సభ్యులు రెడ్డయ్య, పాపులమ్మ దళిత హక్కుల పోరాట సమితి నేతలు పెద్ద గంగయ్య, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత కు సన్మానం

(చెన్నూరు,) రాయల్ జర్నలిజం,సెప్టెంబర్ 9,చెన్నూరు బాలుర ఉన్నత పాఠశాలలో ఆర్ట్స్ టీచర్ గా పని చేయుచున్న ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత వెంకటేశ్వర్లుకు ఆ పాఠశాల ఉపాధ్యాయులు సోమవారం ఘనంగా సన్మానం చేశారు. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఈనెల 5వ తేదీన టీచర్ వెంకటేశ్వర్లుకు జిల్లా కలెక్టర్ తోలేటి శివశంకర్ మరియు డిఈఓ అనురాధ చేతుల మీదుగా ఉత్తమ ఉపాధ్యాయ టీచరుగా అవార్డును అందుకోవడం జరిగింది. ఈ సన్మాన సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను జిల్లాలో జరిగే ప్రతి చిత్రకళా పోటీలకు న్యాయ నిర్ణయతగా వెళ్లడం జరిగిందన్నారు. అలాగే బాలోత్సవం, సోల్ ఎగ్జిబిషన్ ,గ్రూప్ ఎగ్జిబిషన్లో పాల్గొన్నట్లు చెప్పారు. ఈ సన్మాన కార్యక్రమంలో పాఠశాల



ప్రధానోపాధ్యాయులు పద్మనాభం ఉపాధ్యాయులు సుబ్బరాయుడు ,సుబ్బయ్య ,రంగనాయకులు ఇంకా పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# రైతు సేవా కేంద్రాల్లో డీలర్ల షాపులు రైతులకు అందుబాటులో యూరియా



(చెన్నూరు,) రాయల్ జర్నలిజం,సెప్టెంబర్,9: చెన్నూరు మండలంలో రైతులకు యూరియా రైతు సేవా కేంద్రం. మరియు డీలర్ల షాపులు 32 టన్నుల యూరియా అందుబాటులో ఉందని చెన్నూరు మండల వ్యవసాయ అధికారిశ్రీదేవి తెలిపారు. సోమవారం రైతు సేవ కేంద్రాలు డీలర్ షాపులు నిల్వ ఉన్న యూరియాను పరిశీలించారు. అనంతరం శ్రీదేవి మాట్లాడుతూ కనుపర్తి. రామనపల్లి. చెన్నూరు. శివాలపల్లి రైతు సేవా కేంద్రాల్లో యూరియా అందుబాటులో ఉంటుందన్నారు. ఒకటి రెండు రోజుల్లో మరో 40 టన్నులు యూరియా అందుబాటులోకి వస్తుందని తెలిపారు. ఐ సి ఎల్ కంపెనీకి చెందిన లావు యూరియా గ్రా న్యూ లార్ సప్లై చేయడం జరిగిందన్నారు. రైతులు లావు ఏరియాను అంతా యుమఖత చూపడం లేదని కానీ సన్న యూరియా మరియు లావు యూరియా రెండిటికి గాను 46 శాతం నత్రజని అందుబాటులో ఉంటుందన్నారు. లావు యూరియా వేసుకునటం వలన అది ఎక్కువకాలం మొక్కకు అందుబాటులో ఉంటుందని తెలిపారు. మండలంలోని రైతులు యూరియాను వినియోగించుకోవాలని రైతులకు సూచించారు.

# ముగ్గుల పోటీల విజేతలకు బహుమతులు ప్రధానం



(చెన్నూరు,) రాయల్ జర్నలిజం,సెప్టెంబర్ .9: వినాయక చవితి ఉత్సవాలు లో బాగంగా పురస్కరించుకుని సోమవారం చెన్నూరు మండలం కొన్ని ప్రాంతాల్లో మహిళలకు ,బాలికలకు నిర్వహించిన ముగ్గుల పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. ముఖ్యంగా పండుగ సందర్భంగా ఆయా వీధులలో పలు రకాల ఆటలు పోటీల్లో భాగంగా మ్యూజికల్ చైర్స్ రన్నింగ్ రేస్ ,ముగ్గుల పోటీలు ,తాడుల్లాగుడు పోటీలు వంటివి నిర్వహించారు .ఇందులో విజేతైన



వారికి పలు రకాల బహుమతులు అందజేశారు .చెన్నూరు బ్రాహ్మణ వీధికి చెందిన వినాయక ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు .ఈ సందర్భంగా కమిటీ నిర్వాహకులు గొల్ల పుల్లయ్య గారి శివ, చింతకుంట నరేష్ ,రాజేష్ చేతుల మీదుగాబహుమతులు అందజేశారు.ఈ సందర్భంగా కమిటీ నిర్వాహకులు మాట్లాడుతూ ఎంతో ఉత్సాహంగా జరిపే వినాయక చవితి వేడుకల్లో భాగంగా ఆటలు ఫోటోలు నిర్వహించి బహుమతులు అందజేయడం ద్వారా యువతలో ఉత్సాహం నింపడంతో పాటు వేడుకలు ఎంతో ఆనందదాయకంగా మారాయని వివరించారు.

# ఇసుకను అక్రమంగా నిల్వ చేసినా, తరలించినా చర్యలు తప్పవు

### ప్రభుత్వం నిర్ణయించిన నిర్వహణ మరియు రవాణా ధరలకే ఇసుకను సరఫరా చేయాలి

### నిఘా నిమిత్తం మరిన్ని చెక్ పోస్ట్ ల ఏర్పాటు: జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి

రాయల్ జర్నలిజం(రాయచోటి,) సెప్టెంబర్ 9: జిల్లాలో ఇసుక అక్రమంగా నిల్వ చేసినా, తరలించినా చట్టపరంగా తప్పనిసరిగా చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి తెలిపారు.సోమవారం రాయచోటి కలెక్టరేట్ నందలి మినీ వీడియో కాన్ఫరెన్స్ హాల్లో గనులు మరియు రవాణా శాఖ ఆధ్వర్యంలో ట్రాక్టరు, లారీ, టిప్పరు యజమానులతో కలెక్టరు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... ప్రజలకు ప్రభుత్వం ఇసుకను పూర్తిగా ఉచితంగా ఇస్తోంది. కేవలం నిర్వహణ చార్జీలు మరియు రవాణా చార్జీలు మాత్రమే వినియోగదారు చెల్లించాల్సి ఉంటుంది. అయితే ఎక్కడైనా ఇసుకను అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనంతరం జిల్లాలో ఇసుక సరఫరా అమలు విధానాన్ని, సరఫరా సందర్భంగా వాహన చోదకులకు ఏమైనా సమస్యలు ఎదుకొంటున్నారా, వాటి పరిష్కారానికై తీసుకోవాల్సిన చర్యలపై అధికారులు, వాహన యజమానులతో పలు అంశాలలో చర్చించారు. ఇసుక బుకింగ్ నిమిత్తం త్వరలో ప్రభుత్వం ఆన్లైన్ విధానాన్ని తీసుకొస్తోందని, అప్పటి నుంచి మరింత పటిష్ఠంగా ఇసుక సరఫరాను పర్యవేక్షణ చేయగలుగుతామని చెప్పారు. వాహన



యజమానుల సలహాలను కూడా పరిగణలోకి తీసుకుని ఇసుక సరఫరాలో నిఘా నిమిత్తం జిల్లాలో అవసరమైన చోట్ల మరిన్ని చెక్ పోస్ట్ ల ఏర్పాటు చేయాలని మైనింగ్, రవాణా, పోలీస్ అధికారులకు కలెక్టర్ సూచించారు. సమావేశంలో చర్చించిన అంశాలకు సంబంధించి వాహన యజమానుల నుంచి వచ్చిన సలహాలు, సూచనలు కూడా పరిశీలిస్తామని కలెక్టరు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా మైనింగ్ అధికారి రవికుమార్, జిల్లా ట్రాన్స్పోర్ట్ అధికారి భరత్, పోలీస్ అధికారులు, ట్రాక్టరు, లారీ, టిప్పరు యజమానులు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుని మృతి పట్ల పలువురు సంతాపం




రాయల్ జర్నలిజం (కాకుమాను) గత ఐదు సంవత్సరాలుగా స్థానిక కాకుమాను జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో లెక్కలు ఉపాధ్యాయులుగా పని చేస్తూ ఆదివారం అర్ధరాత్రి గుంటూరు ప్రభుత్వ వైద్యశాలలో మృతి చెందిన కే వెంకట సాంబ శివరావు మృతి పట్ల మండల విద్యాశాఖ అధికారి పలువురు సంతాపాన్ని వ్యక్తం చేశారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఉపాధ్యాయుడు కే వెంకట సాంబశివరావు మృతితో పాఠశాల సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు తీవ్ర మనోవేదనకు గురయ్యారు.

# యదేచ్ఛగా ఎర్ర బంగారం దోపిడి



- ఆదివారాలు అయితే మరీ ఘోరం
-రాత్రి సమయాలలో మరి ఎక్కువైనా రవాణా
- అధికారులే సెలవు దినాలలో తరలించుకోవాలని సూచిస్తున్నట్టు సమాచారం
-పలుదఫాలుగా రెవిన్యూ మరియు పోలీస్ వారు సందర్శించి హెచ్చరించిన ఫలితం శూన్యం
-చెరువులు చుట్టుపక్కల ప్రభుత్వ భూములు స్వాహా
-చోద్యం చూస్తున్న రెవిన్యూ మరియు ఇరిగేషన్ అధికారులు.

రాయల్ జర్నలిజం రాయచోటి సెప్టెంబర్ 9:-ఖనిజ సంపదను అడ్డుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఎప్పటికప్పుడు కఠిన నిర్ణయాలను మరియు కొత్త చట్టాలను తీసుకువస్తున్నా..... ఆక్రమణదారులు కొత్త మార్గాలను (మామూళ్ల ముసుగు)అనుసరిస్తూ విలువైన గ్రావెల్ ను దోచుకుంటున్నారు. స్థానిక రెవెన్యూ అధికారులు గానీ జిల్లాస్థాయి మైనింగ్ అధికారులు గానీ అటువైపు కన్నెత్తి చూడకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. రాయచోటి పరిధిలో చుట్టుపక్కల మండలాల( గాలివీడు ,రామపురం, సమ్మెపల్లి , రాయచోటి) చెరువుల యందు గ్రావెల్ తవ్వకాలను అక్రమార్కులు యదేచ్ఛగా నిర్వహిస్తున్నారు. వీళ్ళు ఆడిందే ఆట.... పాడిందే పాట చందాగా మారిపోయింది. నిబంధనల మేరకు ప్రభుత్వ మరియు ప్రైవేటు భూముల్లో మట్టి గ్రావెల్ తవ్వకాలు అనుమతులు కావాలంటే సంబంధిత శాఖకు ముందుగా దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. అందుకు సంబంధించి కొంత మొత్తాన్ని ప్రభుత్వానికి ముందుగా చెల్లించాల్సి ఉంటుంది. తర్వాత మైనింగ్ అధికారులు సూచించిన విధంగా రెండు నుంచి రెండున్నర అడుగు లోతు మాత్రమే తవ్వకాలు జరపాల్సి ఉంటుంది. అంతకుమించి తవ్వితే...... అది నిబంధనలకు విరుద్ధమే అవుతుంది. పైన తెలిపిన చెరువులలోఎటువంటి అనుమతులు లేకుండానే తవ్వకాలు తవ్వేసి దందా సాగిస్తున్నారు. సదరు మాఫియా రాత్రి సమయాలలో జెసిబి సాయంతో సదూర ప్రాంతాలకు ఇక్కడి నుంచి గ్రావెల్ ను తరలిస్తూ లక్షల్లో సంపాదిస్తున్నారనేది సమాచారం. తద్వారా ప్రభుత్వ సంపాదన దోచుకోవడం తోపాటు, ప్రభుత్వానికి రావాల్సిన రాబడికి గండిపడుతోంది. దీంతో రెవెన్యూ యంత్రాంగం ఏమీ చేయలేని నిస్సహాయ స్థితిలో ప్రేక్షక పాత్ర పోషించాల్సి వస్తుందని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.గ్రావెల్ అక్రమ రవాణాను సహకరించేది లేదని స్థానిక నాయకులు కార్యకర్తలకు తెలియజేసినప్పటికీ పట్టించుకోకుండా పలువురు కార్యకర్తలమని చెప్పుకుంటూ అక్రమ వ్యవహారాలకు మరియు ప్రభుత్వ భూములు ఆక్రమణకు పాల్పడుతున్నారు. సంబంధిత ఉన్నతఅధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి, అక్రమ గ్రావెల్ దృష్టి సాదించి, ప్రభుత్వ ఖనిజ సంపాదన కాపాడాలని, అక్రమార్కుల నుంచి ప్రభుత్వ కుంటలు చెరువులు వాగులు, వంకలకు రక్షణ కల్పించాలని, మరియు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పంచాయతీరాజ్ ఆస్తుల పరిరక్షణ రూల్స్ GOMS 188, PRDR dept, dt 21-7-2021, సెక్షన్ 3 c ( i ) మేరకు ప్రతి పంచాయతీకి వాటి ఆస్తులను తెలియజేసే గెజిట్ విడుదల చేయాలని జీవో సారాంశం.... కానీ ఇంతవరకు రాష్ట్రంలో ఏ ఒక్క జిల్లా కలెక్టర్ జారీ చేయకపోవడం గమనార్హం. 13 సంవత్సరాలుగా పంచాయతీ ఆస్తులు అయినటువంటి పార్కులు, స్మశాన వాటికలు, మేత బీల్లు, కల్లం భూములు, బండి బాటలు ,చెరువులు ,వాగులు, వంకలు, గుంటలు, మొదలగు ప్రజాప్రయోజనాల పంచాయతీ భూములు విచ్చిలవిడిగా కబ్జాకు గురి అవుతున్నాయి అన్నది నిజం. లక్షలాది రూపాయలు నెల నెల జీతం తీసుకున్నటువంటి ప్రభుత్వ ఉద్యోగులు నిర్లక్ష్యం వహించడం సబబా......? ఉన్నతాధికారుల బాధ్యతా రాహిత్యం వలన కోట్లాదిమంది జీవన ప్రమాణాలు దెబ్బతింటున్నాయి అన్నది వాస్తవం కాదా....?అక్రమార్కులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రతి గ్రామపంచాయతీలో వీటి వివరాలు అందుబాటులో ఉండాలని పలువురు అధికారులను స్థానికులు కోరుచున్నారు.

**అధికారులు ఏ విధంగా స్పందిస్తారో వేచి చూడాలి....?**

## బ్యాంకు మేనేజర్ ని నియమించండి ప్రభు



రామసముద్రం అక్టోబర్ 9 రాయల్ జర్నలిజం.రామసముద్రం మండల కేంద్రము లో సప్తగిరీ గ్రామీణ బ్యాంకు నందు గత నాలుగు నెలలుగా మేనేజర్ లేక ప్రజలు విలవిల్లాడుతున్నారు.ఈ బ్యాంకు నందు చాలా మంది ఖాతాదారులు మరియు వెలుగు సంఘాలు అకౌంట్ ఇక్కడే వున్నాయి. రైతులు మరియు పాడి రైతులు ఖాతాదారుల వారు లోన్స్ తీసుకోవడానికి చాలా ఇబ్బంది పడుతున్నారు.పై అధికారులు ఇప్పటికైనా స్పందించి మేనేజర్ ను త్వరగా నియమించాలని ప్రజలు కోరుతున్నారు.

## ఏకపక్ష నిర్ణయాలు తీసుకుంటే ఒప్పుకోం



కురబలకోట రాయల్ జర్నలిజం:-ప్రభుత్వ పథకాల లబ్ధిదారుల ఎంపిక తదితర అంశాల్లో అధికారులు, నాయకులు ఏకపక్ష నిర్ణయాలు తీసుకుంటే ఒప్పుకునేది లేదని కురబలకోట మండలం తెట్టు పంచాయతీ పూజారివారిపల్లెకు చెందిన ఆ పార్టీ కార్యకర్తలు ఆగ్రహం వ్యక్తం చేశారు. గత ఐదు సంవత్సరాల వైసీపీ పాలనలో టీడీపీ కోసం శ్రమించిన వారిని గుర్తించి ఆయా గ్రామాలకు చెందిన నాయకుల ప్రమేయంతో నిర్ణయాలు తీసుకోవాలని సూచించారు. ఈ మేరకు ఎంపీడీవో హరినారాయణకు వినతిపత్రం అందజేశారు. కార్యకర్తల అభీష్టాన్ని పక్కనపెట్టి అధికారులు, నాయకులు ఏకపక్షంగా నిర్ణయాలు తీసుకుని ముందునుండి పార్టీకోసం పనిచేసిన వారికి అన్యాయం చేస్తే అధిష్టానం దృష్టికి తీసుకెళ్లతామన్నారు. ఈ సందర్భంగా మెడికల్ షాపు రమేష్, గోపితో పాటు ఆ గ్రామస్థులు పాల్గొన్నారు.

## నిమజ్జనంలో భక్తులకు ఇబ్బందులు కలగకుండా తగిన రక్షణ చర్యలు


బాపట్ల, సెప్టెంబర్ 09 ( రాయల్ జర్నలిజం) బాపట్ల జిల్లా ఎస్పీ శ్రీ తుషార్ డూడి జిల్లాలోని సూర్యలంక, వాడరేవు లలో వినాయక విగ్రహాలు నిమజ్జనం చేసే ప్రదేశాలను సోమవారం పరిశీలించారు. ఎటువంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా పోలీస్ అధికారులు తీసుకున్న భద్రత చర్యలు, ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా తీసుకున్న ముందస్తు చర్యల గురించి చర్చించి పలు సూచనలు చేశారు. వినాయక విగ్రహాల నిమజ్జనానికి వచ్చే వాహనాల రద్దీకి అనుగుణంగా చర్యలు తీసుకోవాలన్నారు. వరుస క్రమంలో వినాయక విగ్రహాలను నిమజ్జనం చేయించాలన్నారు. నిమజ్జనం చేయడానికి తీసుకువచ్చే వినాయకుని విగ్రహంతో పాటు ఎక్కువ మంది స్థానిక భక్తులు వచ్చే అవకాశం ఉంటుందన్నారు. వారందరిని నిమజ్జనం జరిగే ప్రదేశానికి అనుమతిస్తే ఏవైనా అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకునే అవకాశం ఉంటుందన్నారు. కనుక విగ్రహంతో పాటు ఐదు నుంచి పది మందిని మాత్రమే అనుమతించాలన్నారు. మహిళలు, పిల్లలు, మద్యం సేవించిన వారిని అనుమతించరా దన్నారు. ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. నిమర్జనానికి వెళ్లే వాహనాలు, నిమజ్జనం ముగించుకొని వచ్చే వాహనాలు వేరు మార్గాలలో ప్రయాణించే విధంగా చూసుకోవాలన్నారు. వీలైనంతవరకు రాత్రి 10 గంటల లోపు నిమజ్జనాలు ముగిసే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. నిమజ్జనం అనంతరం స్నానాలు ఆచరించే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా రక్షణ పరంగా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. తగిన లైటింగ్ ఏర్పాటు చేసుకోవాలని, గజ ఈతగాళ్లను సిద్ధంగా ఉంచాలని, పోలీసు అధికారులు, సిబ్బంది 24/7 నిమజ్జనం ప్రదేశాలలో అప్రమత్తంగా విధులు నిర్వహించాలని, ప్రజలకు ఇబ్బంది లేకుండా ట్రాఫిక్ నియంత్రించాలని, భక్తులు స్వేచ్ఛగా, సురక్షితంగా నిమజ్జన కార్యక్రమాలు నిర్వహించేందుకు అనువైన పరిస్థితులు కల్పించాలని ఎస్పీహా పోలీస్ అధికారులను ఆదేశించారు.ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలో మొత్తం సుమారు 1536 వినాయక విగ్రహాలను ప్రజలు ఏర్పాటు చేశారన్నారు.హా జిల్లా వ్యాప్తంగా సుమారు 341 వినాయక విగ్రహాలను నిమజ్జనం చేయనున్నారన్నారు. దానికి అనుగుణంగా జిల్లాలో ఉన్న సుమారు 200 నిమర్జన ప్రదేశాలలో పటిష్ట భద్రత చర్యలు తీసుకొని, తగిన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు. వినాయక విగ్రహాలను నిమజ్జనం చేసేందుకు విగ్రహంతో పాటు వచ్చిన వారిలో 5 నుండి 10 మందిని అనుమతించడం జరుగుతుందన్నారు. కమిటీ సభ్యులు మహిళలను, పిల్లలను, మద్యం సేవించిన వారిని నిమర్జన ప్రదేశానికి తీసుకురావద్దని సూచించారు. ప్రతి ఒక్కరు పోలీస్ శాఖ సూచనలు అనుసరిస్తూ వినాయక నిమర్జన కార్యక్రమం సురక్షితంగా జరుపుకోవాలన్నారు. ఎటువంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా ప్రశాంత వాతావరణంలో నిమజ్జనాల ప్రక్రియ జరిగే విధంగా పటిష్ట చర్యలు తీసుకున్నామన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్పీ, వెంట చీరాల డీఎస్పీ జగదీష్ నాయక్, జిల్లా ఎస్.బి ఇన్స్పెక్టర్ నారాయణ, బాపట్ల రూరల్ ఇన్స్పెక్టర్ గంగాధరరావు, చీరాల రూరల్, వేటపాలెం ఎస్.ఐ లు, ఇతర పోలీస్ అధికారులు సిబ్బంది ఉన్నారు.

## అర్జీదారుల సమస్యలను బాధ్యతగా పరిష్కరించాలి: జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి



రాయల్ జర్నలిజం రాయచోటి, సెప్టెంబర్ 9:ప్రజా సమస్యల ఫిర్యాదుల వేదిక కార్యక్రమానికి సంబంధించి ఎప్పటికప్పుడు అర్జీదారుల సమస్యలను బాధ్యతగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి అధికారులను ఆదేశించారు. రాయచోటి కలెక్టరేట్లోని సమావేశ హాలులో సోమవారం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రసెల్ సిస్టం-పిజిఆర్ఎస్) కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... ఈ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ద్వారా అందిన ప్రజల సమస్యలను అత్యంత ప్రాధాన్యతతో బాధ్యతగా పరిష్కరించాలి. ముఖ్యమంత్రి కార్యాలయం కూడా ఫిర్యాదుల పరిష్కారం పై నేరుగా పర్యవేక్షణ చేయడం జరుగుతుంది. ప్రతి గ్రీవెన్స్ను మరియు ప్రజల నుంచి వచ్చే ఫీడ్ బ్యాక్ ను ప్రభుత్వం సీరియస్ గా పరిశీలిస్తుంది. కాబట్టి అధికారులందరూ ప్రాధాన్యతగా ఫిర్యాదులను నూరు శాతం పరిష్కరించాలి. ఇప్పటికే పెండింగ్లో ఉన్న బియాండ్ ఎస్ఎల్ఏ దరఖాస్తులపై వెంటనే చర్యలు తీసుకుని పరిష్కరించాలి. సమస్యను పట్టుకొని పరిష్కారం కోసం ఎంతో ప్రయాసతో ప్రజలు అధికారుల వద్దకు వస్తారు. వారి సమస్యను సావధానంగా వినాలి. సమస్య ఏమిటి, దానిని ఎలా పరిష్కరించాలన్న విషయాలపై అధికారులకు అవగాహన ఉండాలి. చిత్తశుద్ధితో ప్రజల సమస్యలను నాణ్యతగా పరిష్కరించాలని కలెక్టర్ పేర్కొన్నారు. అనంతరం వివిధ సమస్యలతో వచ్చిన ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. ప్రజల నుండి అందిన కొన్ని విజ్ఞప్తులుసంబేపల్లి మండలం దుద్యాల గ్రామం వడ్లపల్లికి చెందిన అమర్నాథరెడ్డి... తన రేషన్ కార్డులో తన కుమారుని పేరు కూడా చేర్పించాలని కలెక్టరుకు అర్జీ సమర్పించారు.రామసముద్రం మండలం నారిగానివారిపల్లె గ్రామం కొత్త ఇండ్లకు చెందిన శంకరమ్మ... ప్రభుత్వ అనాధీన భూములలో తాను వ్యవసాయ కూలీ పనులు చేసుకుంటున్నానని... తన బ్రతుకుతెరువు నిమిత్తం కొంత భూమిని ఇప్పించాలని కలెక్టరుకు అర్జీ సమర్పించారు.రాజంపేట మండలంలో కూచివారిపల్లె గ్రామం ఎన్టీఆర్ కాలనీలో నివసించే ఆర్ భారతి... నేను కడు పేదరాలిని. ఇళ్లలో పాచి పనులు చేసుకుని బ్రతుకు వెళ్లదీస్తున్నాను. నివసించడానికి ఇల్లు లేదు. ప్రభుత్వ గృహాన్ని మంజూరు చేయించవలసిందిగా విన్నవిస్తూ కలెక్టరుకు అర్జీ సమర్పించారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## బసవన్న పల్లిలో ఘనంగా వినాయక నిమిజ్జనం



అమరాపురం రాయల్ జర్నలిజం: సెప్టెంబర్ 9- సత్య సాయి జిల్లా మడకశిర నియోజకవర్గం అమరాపురం మండలంలో బసవనపల్లి గ్రామంలో శ్రీ శనేశ్వర స్వామి ఆలయం బస్టాండ్ ప్రాంగణంలో బసవన్నపల్లి లోకల్ బాయ్స్ ఆధ్వర్యంలో ప్రతిష్టాపనం ఏర్పాటు చేసిన శ్రీ వరసిద్ధి వినాయక స్వామి విగ్రహానికి బసవన్నపల్లి లోకల్ బాయ్స్ ఆధ్వర్యంలో సోమవారం సాయంత్రం విగ్రహానికి ప్రత్యేక పూజలను అర్చకులచే నిర్వహించి, విచ్చేసిన వారి అతిథులు పోలీస్ సిబ్బంది మరియు పాత్రికేయులకు, స్థానిక ముఖ్యమైన లోకల్ బాయ్స్ కమిటీ లో వారికి సాలువ కప్పి ఘనంగా సన్మానం చేశారు. అనంతరం బసవలపల్లి లోకల్ బాయ్స్ సాయంత్రం స్వామివారిని ట్రాక్టర్ లో కూర్చోబెట్టి వివిధ రకాల పుష్పాలతో స్వామి వారిని అలంకరించారు. ఈ సందర్భంగా యువకులు, పిల్లలు,మహిళలు ఊరేగింపు కార్యక్రమంలో పాల్గొన్నారు. ర్యాలీలో డీజే ను ఏర్పాటు చేసి పాటలకు అనుగుణంగా యువకులు నృత్య ప్రదర్శనలు చేశారు. అనంతరం చెరువులో స్వామివారిని నిమజ్జనం చేశారు. పాల్గొన్న భక్తాదులకు అన్నదాన కార్యక్రమం చేపట్టారు.

## ఉపాధ్యాయులకుమధ్యంతర భృతిని వెంటనే ప్రకటించాలి

### జిల్లా అధ్యక్షులు అంకం శివారెడ్డి డిమాండ్



రాయల్ జర్నలిజం రాయచోటి సెప్టెంబర్:9కొత్త పిఆర్సి అమలులోనికి వచ్చేంతవరకు ఉపాధ్యాయులకు 30 శాతం మధ్యంతర భృతిని ప్రభుత్వం వెంటనే ప్రకటించాలని ఎస్టియు అన్నమయ్య జిల్లా అధ్యక్షులు అంకం శివారెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం మధ్యాహ్నం భోజన విరామ సమయంలో సంబేపల్లిజిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎస్టియు సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా శివారెడ్డి మాట్లాడుతూ కొత్త పిఆర్సి కోసం కమిటీని ప్రభుత్వం వెంటనే ప్రకటించాలన్నారు. గత ప్రభుత్వం నిలుపుదల చేసిన పిఎఫ్, ఏపీజిఎల్ఐ, పదవీ విరమణ ప్రయోజనాలు, సంపాదిత సెలవుల నగదు చెల్లింపు వంటి పాత బకాయిలను చెల్లించేందుకు ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలన్నారు. పని సర్దుబాటులో జరిగిన లోపాలను సవరించి ఉపాధ్యాయులకు న్యాయం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మడితాటి నరసింహారెడ్డి. ఎస్ టి యు స్టేట్ కౌన్సిలర్ మురళి కుమార్, డిస్టిక్ కన్వీనర్ వెంకటేశ్వర రెడ్డి, మండల అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, ఆర్థిక కార్యదర్శి రాజారెడ్డి, సంఘ నాయకులు దామోదర్ రెడ్డి, రామకృష్ణారెడ్డి , ధనుంజయ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## చట్టపరంగా విచారించి బాధితులకు న్యాయం చేస్తాం



బాపట్ల ,సెప్టెంబర్ 09 ( రాయల్ జర్నలిజం ) చట్టపరంగా విచారించి ఫిర్యాదీదారుల సమస్యలు పరిష్కరించి బాధితులకు న్యాయం చేస్తామని జిల్లా ఎస్పీ తుషార్ డూడి తెలిపారు. సోమవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో "ప్రజాసమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమాన్ని ఎస్పీ నిర్వహించారు. కుటుంబ సమస్యలు, ఆర్థిక నేరాలు, భూవివాదాలు, మరికొన్ని ఇతర సమస్యలతో వచ్చిన ప్రజలు వారి సమస్యలను ఎస్పీ కి విన్నవించుకున్నారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 42 మంది ఫిర్యాదీదారులు వారి సమస్యలను ఎస్పీ కి స్వయంగా విన్నవించుకున్నారు. ఎస్పీసమస్యలను క్షుణ్ణంగా విని, వినతులను పరిశీలించి సంబంధిత పోలీస్ అధికారులతో మాట్లాడి త్వరిత గతిన విచారించి నిర్దిష్ట గడువులోపు చట్టపరిధిలో సమస్య పరిష్కరించాలని, సమస్య పరిష్కారానికి తీసుకున్న చర్యలకు సంబందించిన నివేదికను కార్యాలయానికి పంపాలని ఆదేశించారు.ప్రజాసమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమంలో వచ్చిన ఫిర్యాదుల పై హాచట్టపరంగా విచారించి బాధితులకు న్యాయం చేస్తామని ఎస్పీ తెలిపారు. ప్రతి సోమవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో నిర్వహించే ఈ కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎస్పీ తో పాటుగా అడిషనల్ ఎస్పీ టి.పి.విఠలేశ్వర్, ఎస్.ఐ సురేష్, ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# గంగమ్మ ఒడి చేరిన గణనాథుడు

### ఉత్సాహం కేరింతలతో వినాయక నిమర్జనాలు

### రంగులు చల్లుకుంటూ డీజే పాటలకు ఆడుతూ పాడుతూ గ్రామాలలో సందడి



రామసముద్రం.సెప్టెంబర్ 9 రాయల్ జర్నలిజం: రామసముద్రం మండలంలో వినాయక చవితి సంబరాలు కొనసాగుతున్నాయి అందులో భాగంగా మూడవ రోజు కొన్ని గ్రామాలలో వినాయక నిమర్జనాలు అంగరంగ వైభవంగా జరిగాయి.యువత పెద్ద ఎత్తున పాల్గొని గత మూడు రోజులుగా గ్రామాలలో కొలువుదీరిన గణనాథులను పూజించి ధరించి సోమవారం గణనాథుని తల్లి గంగమ్మ ఒడికి చేర్చారు. రామసముద్రంలోని గుంతల పేట గ్రామం,దీన్ని పల్లి గ్రామం,మినికి,తిరుమల రెడ్లపల్లి,పెద్దకురప్పల్లి,ఉలపేట, మాలే నత్తం,మొదలగు గ్రామాలలో గణేష్ నిమర్జనం ఉత్సవాలను నిర్వహించుకున్నారు. ఆ వినాయకుడు ముందు మహిళలు చిన్నారులు పెద్దలు యువత పెద్ద ఎత్తున సాంస్కృతిక కార్యక్రమాలకి డ్యాన్సులు వేసి పలువురిని ఆకట్టుకున్నారు. గ్రామాలలో ఎలాంటి అవాచనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ మెంబర్లు,కార్యనిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

## వాల్మీకి ముదిరాజ్ సంఘానికి స్థలం కేటాయించాలి



రాయల్ జర్నలిజం సెప్టెంబర్9: లక్కిరెడ్డిపల్లి మండల కేంద్రంలో వాల్మీకి ముదిరాజ్ సంఘానికి భవన నిర్మాణం కొరకు స్థలం కేటాయించాలని లక్కిరెడ్డిపల్లి మండల తాసిల్దార్ లక్ష్మీప్రసన్న గారికి,వాల్మీకి ముదిరాజ్ ఐక్యవేదిక ఆధ్వర్యంలో వినతి పత్రం సమర్పించిన సంఘం నాయకులు విజయ భాస్కర్, మద్దుల రామచంద్రయ్య, బిజెపి కృష్ణ, మూగి వెంకటరమణ,ల ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, మండల కేంద్రంలో మాకు శ్రీ వాల్మీకి మహర్షి జయంతిని అలాగే జ్యోతిరావ్ పూలే, అంబేద్కర్ జయంతి,పండుగల సందర్భంగా ఆధ్యాత్మిక కార్యక్రమాలు, భజనలు కీర్తనలు,సమావేశాలు నిర్వహించు కోవడానికి, అనువైన స్థలం లేదని కావున మాకు మండల కేంద్రంలో,స్థలం కేటాయిం చవలెనని, కోరారు ఈ కార్యక్రమంలో వెంకటకృష్ణయ్య RMP,అదిశేఖర్ Rtd టీచర్ ఆదినారాయణ,నాగరాజు, రామాంజనేయులు, నాగభూషణం, యోగాంజనేయులు, బాలు,మల్లయ్య, మహేష్,శ్రీనివాసులు, రాజా,అంజి,మొదలగు వారుపాల్గోన్నారు

# 21 ఏళ్ల తర్వాత సీవీ ఆనంద్‌కు అరుదైన అవకాశం



హైదరాబాద్ : హైదరాబాద్ పోలీసు కమిషనర్‌గా సీవీ ఆనంద్ మరోసారి నియమితులయ్యారు. కొత్తకోట శ్రీనివాసరెడ్డిని హఠాత్తుగా బదిలీ చేసిన సర్కారు.. కొత్త కొత్వాల్‌గా సీవీ ఆనంద్‌ను తీసుకువచ్చింది. దీంతో ఏడాదిలో ఈయన నాలుగో కమిషనర్‌గా రికార్డులకు ఎక్కారు. మొదటి, నాలుగు స్థానాలు ఆనంద్‌వే కాగా.. మధ్యలో మాత్రం శాండిల్య, శ్రీనివాసరెడ్డి పని చేశారు. మరో విశేషం ఏమిటంటే.. 21 ఏళ్ల తర్వాత హైదరాబాద్‌కు డీజీపీ స్థాయి అధికారిని సీపీగా నియమించడం. నగరానికి 61వ పోలీసు కమిషనర్‌గా ఆనంద్ సోమవారం ఉదయం బాధ్యతలు స్వీకరించనున్నారు.

**2021లో తొలిసారిగా నియామకం..**

హైదరాబాద్ పోలీసు కమిషనరేట్ పరిధిలోని ఈస్ట్ జోన్, సెంట్రల్ జోన్లకు డీసీపీ, ట్రాఫిక్ విభాగం అదనపు సీపీగా పని చేసిన ఆనంద్ 2021లో తొలిసారిగా సిటీ కొత్వాల్ అయ్యారు. ఆ ఏడాది డిసెంబర్ 25 నుంచి గత ఏడాది అక్టోబర్ 12 వరకు విధులు నిర్వర్తించిన సీవీ ఆనంద్... ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఆ మరుసటి రోజు బదిలీ అయ్యారు. అప్పటి నుంచి గత ఏడాది డిసెంబర్ 13 వరకు సందీప్ శాండిల్య పోలీసు కమిషనర్‌గా వ్యవహరించారు. ఆ మరుసటి రోజు బాధ్యతలు స్వీకరించిన కొత్తకోట శ్రీనివాస రెడ్డిని శనివారం బదిలీ చేసిన ప్రభుత్వం మళ్లీ సీవీ ఆనంద్‌నే కొత్వాల్‌గా నియమించింది.

**నగర కమిషనరేట్ చరిత్రలో తొలిసారి..**

హైదరాబాద్ పోలీసు కమిషనరేట్‌కు 177 ఏళ్ల చరిత్ర ఉంది. అయితే సుదీర్ఘకాలం నిజాం ఏలుబడిలో ఉన్న హైదరాబాద్ 1948 సెప్టెంబర్‌లో జరిగిన ఆపరేషన్ పోలోతో దేశంలో విలీనమైంది. అప్పటి నుంచి ఇప్పటి వరకు మొత్తం 45 మంది పోలీసు కమిషనర్లుగా పని చేశారు. కేవలం రెండు సందర్భాల్లోనే ఏడాదిలో ముగ్గురు కమిషనర్లుగా పని చేశారు. ఈసారి ఆ కాలంలో ఏకంగా నలుగురు మారారు. ఆనంద్‌ది పునరాగమనం అయినప్పటికీ... ఈయన నాలుగో అధికారే. 1990లో మాత్రం మత కలహాలు సహా అప్పటి ప్రత్యేక పరిస్థితుల నేపథ్యంలో ఏడాదిలో నలుగురు పోలీసులు కమిషనర్లుగా బాధ్యతలు నిర్వర్తించారు.

**ఇప్పటి వరకు ఏడుగురికే...**

హైదరాబాద్ పోలీసు కమిషనరేట్ తొలి కొత్వాల్ హసన్ అలీ ఖాన్ నుంచి గత ఏడాది పోలీసు కమిషనర్‌గా వచ్చిన కొత్తకోట శ్రీనివాసరెడ్డి వరకు మొత్తం 60 మంది అధికారులు ఈ పోస్టులో పని చేశారు. సీవీ ఆనంద్ సంఖ్య 61 కాగా.. ఇప్పటి వరకు ఏడుగురికి మాత్రమే రెండోసారి నగర పోలీసు చీఫ్‌గా పని చేసే అవకాశం దక్కింది. గతంలో సి.రంగస్వామి అయ్యంగర్, బీఎన్ కాలియా రావు, ఎస్పీ సత్తారు, కె.విజయరామారావు, ఆర్.ప్రభాకర్‌రావు, వి.అప్పారావు, ఆర్పీ సింగ్‌లకు మాత్రమే ఇలా పని చేయగలిగారు. 2003లో ఆర్పీ సింగ్ తర్వాత 21 ఏళ్లకు సీవీ ఆనంద్‌కు ఈ అరుదైన రికార్డు సాధించారు.

**చట్టం లేకపోయినా మహారాష్ట్ర తరహాలో..**

నగర కొత్వాల్‌గా పునరాగమనం చేసిన ఆనంద్ 1991 బ్యాచ్‌కు చెందిన ఐపీఎస్ అధికారి. ప్రస్తుతం డీజీపీ హోదాలో పోలీసు విభాగానికి నేతృత్వం వహిస్తున్న పోలీసు బాస్ డాక్టర్ జితేందర్‌ది 1992 బ్యాచ్. ఇలా డీజీపీ కంటే సీనియర్ అయిన అధికారి సిటీ కొత్వాల్‌గా నియమితులయ్యారు. ఈ విధానం ప్రత్యేక చట్టం ద్వారా మహారాష్ట్రలో ఉంది. అక్కడి ప్రత్యేక పరిస్థితులు, అనివార్య కారణాల నేపథ్యంలో డీజీపీ కంటే సీనియర్ అధికారినే ముంబై కమిషనర్‌గా నియమిస్తుంటారు. క్షేత్రస్థాయిలోనూ మహారాష్ట్ర డీజీపీ కన్నా ముంబై నగర కమిషనర్‌గా ఎక్కువ బాధ్యతలు, అధికారాలు ఉంటాయి.

**ఆదర్శ్‌నగర్ టు 'బంజారాహిల్స్'..**

క్రికెట్, బ్యాడ్మింటన్, గోల్ఫ్ తదితర క్రీడల్లోనూ తనదైన మార్కు కలిగిన సీవీ ఆనంద్ పూర్వీకులది రంగారెడ్డి జిల్లాలోని కుంట్లూరు. ఆనంద్ కుటుంబం మాత్రం ఆదర్శ్‌నగర్‌లో నివసించేది. ఆయన పాతబస్తీలోని ప్రభుత్వ మెటర్నిటీ ఆస్పత్రిలో జన్మించారు. హెచ్‌పీఎస్ నుంచి మొదలైన ఆయన విద్యాభ్యాసం ఐపీఎస్ వరకు వెళ్లింది. బంజారాహిల్స్‌లోని తెలంగాణ కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్ (టీజీ సీసీసీ), అందులోని పోలీసు కమిషనర్ కార్యాలయం సైతం ఆయన హయాంలోనే ప్రారంభమైంది. ఆయన కొత్వాల్‌గా ఉండగా హైదరాబాద్ నార్కోటిక్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ వింగ్ (హెచ్–న్యూ) సహా అనేక విభాగాలకు అంకురార్పణ జరిగింది.

# రుణమాఫీకి 2.25లక్షల మంది రైతుల వివరాలు సేకరణ: మంత్రి తుమ్మల

హైదరాబాద్: రాష్ట్రంలో పంట రుణాలు మాఫీ కాని రైతలకు సంబంధించి క్షేత్ర స్థాయిలో అధికారులు ఇప్పటివరకూ 2.25లక్షల మంది వివరాలను సేకరించారని వ్యవసాయశాఖ మంత్రి తమ్మల నాగేశ్వరరావు వెల్లడించారు. ఆదివారం రుణమాఫీపై మంత్రి ఒక ప్రకటన విడుదల చేశారు. రుణమాఫీపైన, రైతుభరోసాపైన ప్రభుత్వం స్పష్టమైన విధానంతో ముందుకు వెళుతున్నట్టు తెలిపారు. గత ప్రభుత్వంలోలాగా ఒకసారేమో లక్ష రుపాయల రుణమాఫీకే 4 వాయిదాలు తీసుకొని, రెండోసారి 5 వ సంవత్సరములో సగం మందికో రుణమాఫీ చేయలేదన్నారు. కేసిఆర్ అధికారంలో ఉన్నపుడు అమలు చేసిన వడ్డీమాఫీ పథకాన్ని ప్రస్తావించే ధైర్యం లేక, తమ ప్రభుత్వం అమలు చేస్తున్న రుణమాఫీపై అర్థం, పర్థం లేని ఆరోపణలు చేస్తూ, రైతులను ఆందోళనలకు గురి చేస్తున్నారన్నారు. తెలంగాణకి, మరీ ముఖ్యంగా రైతాంగానికి ద్రోహం చేసింది ఎవరో, రుణమాఫీ పేరుతో వంచన చేసింది ఎవరో, ఏ ఊరుకైనా, ఏ గడపకైనా వెళ్లి అడిగి చూడాలని, కనీసం అప్పుడైనా గత నిర్వకాలు తెలుస్తాయన్నారు. ఆ పని ఎలాగు చేయ్యరు కాబట్టి, బిఆర్ఎస్‌పార్టీకి సరైన విధంగా కర్రు కాల్చి వాతలు పెట్టినట్లు, గత రెండు ఎన్నికలలో ప్రజలు బుద్ధి చెప్పారన్నారు. 2018 రుణమాఫీ అమలుకు కూడా కుటుంబమే యూనిట్. ఆ కుటుంబ నిర్ధారణకు ప్రాతిపదిక ప్రభుత్వం వద్ద ఉన్న సమాచారం ప్రకారం అని చెప్పినప్పటకీ ప్రామాణికంగా తీసుకున్నది రేషన్ కార్డే కదా. ఇది కాదని చెప్పగలరా? కేవలం సగం మందికే ఇచ్చి, 20.84 లక్షల మందికి ఎగ్గొట్టిన విషయం నిజం కాదా అని ప్రశ్నించారు. సగం మందికే చేసిన రుణమాఫీలో కూడా 2.26 లక్షల మందికి సంబంధించిన 1419 కోట్ల రూపాయల రుణమాఫీ డబ్బులు తిరిగి ప్రభుత్వ ఖజానాకు వచ్చినా, వాటిని తిరిగి రైతుల ఖాతాలకు చెల్లించే ప్రయత్నం చేశారా అని ప్రశ్నించారు. బోడిగుండును, మోకాలికి ముడివేసే పెద్దలు, రుణమాఫీ కాకపోవడానికి 31 కారణాలు అని చెబుతున్నారని, ప్రతి ఒక్కరికి సమాచార పత్రం ఇచ్చి, అందులో కారణం పేర్కొని, వాటిని సరిదిద్దే విధంగా తాము చేస్తున్నామని, బిఆర్ఎస్‌లాగా తప్పించుకునే ప్రయత్నం చేయడంలేదన్నారు. ఒకరిద్దరు రైతులు కాదు, 2018 రుణమాఫీ కాని 20 లక్షల మంది రైతుల పేర్లు ఇవ్వగలం అని తెలిపారు. రుణమాఫీ 2024 పథకం అమలులో ఉన్నది, గత ప్రభుత్వంలోలాగా ఐదేళ్ళు చేయమని, ఈ పంట కాలంలోనే పూర్తి చేస్తామన్నారు. ఆగస్టు 15 కల్లా ఇచ్చిన మాట ప్రకారం సరైన వివరాలు ఉన్న 2 లక్షలలోపు ఉన్న అన్ని



ఖాతాలకు రుణమాఫీ వర్తింపచేశామని తెలిపారు. మొదటి పంటకాలంలోనే 22 లక్షల మందికి 18 వేల కోట్లు ఒకే విడతలో మాఫీ చేసామన్నారు. కుటుంబ నిర్ధారణ కాని వాళ్ళని వ్యవసాయాధికారులు వివరాలు సేకరిస్తున్నారు. ఇప్పటికే 2.65 లక్షల మంది వివరాలు సేకరించినట్టు వెల్లడించారు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన 9 నెలల కాలంలోనే 26,140.13 కోట్లు రైతు సంక్షేమానికి ఖర్చు పెట్టినట్టు తెలిపారు. గత ప్రభుత్వం చెల్లించకుండా బకాయిలు పెట్టిన యాసంగి రైతుబంధు, పచ్చిరొట్ట విత్తనాల సబ్సిడీ, పామాయిల్ రైతులకు చెల్లించాల్సిన ప్రోత్సహకాలు, డ్రిప్ కంపెనీలకు ఇవ్వాల్సిన సబ్సీడీలు కూడా చెల్లించిన మాట నిజం కాదా అని ప్రశ్నించారు. గత రైతుబంధులో 25,000 కోట్ల రూపాయలు ప్రజాధనం దుర్వినియోగం చేసారని రైతులలో అభిప్రాయం వ్యక్తం కావడంతో మరింత పకడ్బందిగా పంట వేసినవారికే, కౌలు రైతులకు, సాగులో ఉన్న భూమికే రైతుభరోసా వర్తింపచేయడానికి నిశ్చయించి, విధివిధానాల రూపకల్పన చేస్తున్నట్టు వెల్లడించారు. గత పదేళ్ళలో ఒక్క పథకాన్ని కూడా సక్రమంగా అమలు చేయని పెద్దలు, పది నెలలు కూడా గడవకముందే, మైకులముందుకు వచ్చి గోంతు చించుకోవడం నిజంగా శోచనీయం అన్నారు. ముఖ్యమంత్రి చెప్పిన, ఉప ముఖ్యమంత్రి చెప్పిన ఇంకా మా సహచర మంత్రివర్యులు చెప్పిన తమ అందరిదీ ఒకటే మాట అన్నారు. 100 శాతం రుణమాఫీ అయినట్లు తాము ప్రకటించినట్లు, ఒక విష ప్రచారానికి తెరలేపి రైతులను ఆందోళన పరుస్తున్నది బిఆర్ఎస్ నేతలే అన్నారు. ఇప్పటికైనా బుద్ధితెచ్చుకొని అసత్య ప్రచారాలు మానుకొని వడ్డీమాఫీ చేయ్యకుండా వదిలేసిన 22లక్షల కుటుంబాల దగ్గరకు వెళ్లి వారికి క్షమాపణ అడిగి పాపాలను ప్రాయశ్చితం చేసుకోవాలని మంత్రి తుమ్మల నాగేశ్వరావు బిఆర్ఎస్ నేతలకు సూచించారు.

# గణపతి జన్మించిన గ్రామం.. నేటికీ సైన్స్ చేదించలేని సరస్సు రహస్యం.. ఎక్కడంటే..



అమరావతి : హిందూ వేద క్యాలెండర్ ప్రకారం ప్రతి సంవత్సరం వినాయక చవితి ఉత్సవాలు భాద్రపద మాసంలోని శుక్ల పక్ష చతుర్థి తిథి నుంచి ప్రారంభమవుతాయి. ఈ రోజున విఘ్నాలకధిపతి గణేశుడు అవతరించినట్లు నమ్మకం. ఈ పండుగను 10 రోజుల పాటు జరుపుకుంటారు. ఈ సమయంలో ప్రజలు తమ ఇళ్లలో గణపతి విగ్రహాన్ని ప్రతిష్టించి పూర్తి ఆచారాలతో పూజిస్తారు. ఈ తొమ్మిది రోజులు గణేశుడికి ఇష్టమైన వస్తువులను నైవేద్యంగా సమర్పించడం ద్వారా అన్ని అడ్డంకులు తొలగిపోతాయి.

**గణేశుడు ఎలా జన్మించాడంటే**

శివపురాణంలో వినాయకుని జననం గురించి ఒక కథ ఉంది. ఈ కథనం ప్రకారం పార్వతిదేవి ఒకసారి తన శరీరంపై మురికిని తొలగించుకోవడానికి నలుగు, పసుపుని పెట్టుకుంది. దీని తరువాత పు ముద్దను తన చేతిలోకి తీసుకుని దానితో ఒక బొమ్మను తయారు చేసింది. ఆపై ఆ బొమ్మకు ప్రాణం పోసింది. ఇలా గణపతి దేవుడు జన్మించాడు.

**ఎక్కడ జన్మించాడంటే**

గణపతి ఉత్తరాఖండ్ రాష్ట్రంలోని ఉత్తరకాశీ జిల్లాలో ఉన్న అందమైన సరస్సు దోడితాల్ సమీపంలో జన్మించాడు. ఈ ప్రదేశం సముద్ర మట్టానికి 3,310 మీటర్ల ఎత్తులో ఉంది. ఈ సరస్సు సమీపంలో ఉన్న ఆలయం గణేశుని జన్మస్థలంగా పరిగణించబడుతుంది. ఈ ఆలయానికి ఎదురుగా ఉన్న సరస్సుకు సంబంధించి ఒక పెద్ద రహస్యం కూడా ఉంది. ఇక్కడ గణేశుడు తన తల్లి పార్వతితో కలిసి కొలువు దీరాడు. ఇక్కడ పార్వతీ దేవి అన్నపూర్ణ రూపంలో కొలువై ఉంది. అన్నపూర్ణ దేవిని, గణేశుడిని పూజించేందుకు భక్తులు ఇక్కడికి వస్తుంటారు. నేటికీ గణపతి దోడితాల్‌లోని అన్నపూర్ణ ఆలయంలో తన తల్లితో కలసి కొలువై ఉన్నాడని స్థానికుల నమ్మకం.

**దోడితాల్ సరస్సు రహస్యం**

దోడితాల్ షట్కోణ సరస్సు ఒకటి నుండి ఒకటిన్నర కిలోమీటర్ల వరకు విస్తరించి ఉంది. దీని లోతు ఎంత ఉందో ఇప్పటి వరకు ఎవరూ ఊహించలేకపోయారు. చాలా సార్లు చాలా మంది శాస్త్రవేత్తలు సరస్సు లోతును కొలవడానికి ప్రయత్నించారు. అయితే ఆ ప్రయత్నాలు విఫలమయ్యాయి. దోడితాల్ సరస్సు లోతు ఇప్పటికీ రహస్యంగానే ఉంది.

**దోడితాల్ సరస్సును భాగీరథికి అనుసంధానం చేయడం**

దోడితాల్ ఉత్తరకాశీ జిల్లాలోని మంచి మంచినీటి పర్వత సరస్సు. ఇది 3,657 మీటర్ల ఎత్తులో ఉంది. ఇక్కడ జన్మించిన అస్సీ గంగా నది భాగీరథి నదిలో కలిసిపోతుంది. ఈ రెండు నదుల సంగమం గంగోరిలో జరుగుతుంది.


# విరాళ సేకరణ చేపట్టడం అభినందనీయం మండిపల్లి లక్ష్మీప్రసాద్ రెడ్డి

రాయల్ జర్నలిజం రాయచోటి ఆగస్టు 9:జలవిలయంతో అల్లాడిన విజయవాడ వరద బాధితులను తమ వంతు ఆదుకునేందుకు రాయచోటి ప్రాంతానికి చెందిన ప్రయవేట్ విద్యాసంస్థలు, వ్యాపారస్తులు, వివిధ వర్గాల ప్రజలు మానవత్వంతో ముందుకు వచ్చి ఆర్థికంగా చేయూతనిచ్చేందుకు ముందుకు వచ్చాయి. ప్రయివేట్ విద్యాసంస్థల రాష్ట్ర జెఏసి పిలుపుమేరకు విరాళాల సేకరణ కార్యక్రమాన్ని సోమవారం ఉదయం రాయచోటి పట్టణంలోని ఎస్ వి విద్యామందిర్ ప్రాంతంలో మంత్రి సోదరుడు మండిపల్లె లక్ష్మీ ప్రసాద్ రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా మండిపల్లె లక్ష్మీ ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ వరదబాధితులను మానవత్వంతో దాతలు ఆదుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ తరుణంలో ప్రయివేట్ విద్యాసంస్థల రాష్ట్ర జెఏసి పిలుపువేరకు విరాళాల సేకరణ చేపట్టడం అభినందనీయం,ఆదర్శనీయమన్నారు. ప్రయివేట్ విద్యాసంస్థల రాష్ట్ర జెఏసి కన్వీనర్ డా పి మదన మోహన్ రెడ్డి మాట్లాడుతూ వరదలతో సర్వస్వం కోల్పోయిన బాధితులను చేయి చేయి తోడుగా నిలుద్దామన్నారు. శ్రీ లేఖ గార్మెంట్స్ ప్రొఫరైటర్ పుష్పరాజు రూ 50 వేలు విలువ చేసే నూతన వస్త్రాలును అంధించడం అభినందనీయమన్నారు. దాతలు విరివిగా విరాళాలు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. విరాళాల సేకరణ కార్యక్రమం పట్టణంలో కొత్తపేట, బస్



స్టాండ్,బ్రాహ్మణ స్ట్రీట్,కంసల స్ట్రీట్,గాంధీ బజార్ లలో కొనసాగింది. ఈ కార్యక్రమంలో ఎస్ డి ఎచ్ ఆర్ విద్యాసంస్థల అధినేత హరినాథ రెడ్డి, అర్చన విద్యాసంస్థల అధినేత పి ,మదన్ మోహన్ రెడ్డి, ప్రయివేట్ స్కూల్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ డా సుధాకర్ రెడ్డి, ఎస్ వి విద్యామందిర్ రమణా రెడ్డి,సందీప్ స్కూల్ వెంకట్రామి రెడ్డి, వైవి నాగిరెడ్డి డిగ్రీ కళాశాల జయప్రకాష్ రెడ్డి, రెయిన్ బో స్కూల్ వెంకట్రామి రెడ్డి,నాగేశ్వర రావు, కరెస్పాండెంట్ లు వెంకట్రామి రెడ్డి, కరెస్పాండెంట్ లు కిషోర్ కుమార్,ఇషాక్,నిస్సార్,ప్రభాకర్, సురేంద్ర,అల్లా బక్ష్ , జాఫర్ ,రఘు,రోటరీ క్లబ్ కృష్ణదేవరాయులు,గార్మెంట్ అసోసియేషన్ జోషీ పలువురు వ్యాపారస్తులు పాల్గొన్నారు.

# రూ.4వేల కోట్లకు బకాయిలు.. బంగ్లాదేశ్‌కు అదానీ గ్రూప్ వార్నింగ్




న్యూఢిల్లీ : రాజకీయ అనిశ్చితితో సతమతమవుతోన్న పొరుగుదేశం బంగ్లాదేశ్ లో ఇంధన సంక్షోభం నానాటికీ తీవ్రమవుతోంది. ఇంధన కొరతను తీర్చుకునే క్రమంలో అప్పుల భారం తాత్కాలిక ప్రభుత్వం నెత్తిన నిప్పులకుంపటిగా మారింది. భారత్‌కు చెందిన అదానీ గ్రూప్‌నకు ఆ దేశం దాదాపు 500 మిలియన్ డాలర్ల (భారత కరెన్సీలో దాదాపు రూ. 4వేల కోట్ల) బకాయిలు చెల్లించాల్సి ఉంది. దీనిపై తాజాగా ఆ సంస్థ బంగ్లా ప్రభుత్వాన్ని హెచ్చరించింది. ఝూర?ండ్‌లో అదానీ పవర్‌కు చెందిన గొడ్డా ప్లాంట్ నుంచి మొత్తం విద్యుత్ ఉత్పత్తిని బంగ్లాదేశ్‌కు సరఫరా చేసేందుకు ఒప్పందం జరిగింది. 2017లో అప్పటి ప్రధాని షేక్ హసీనా ప్రభుత్వం ఆధ్వర్యంలో బంగ్లాదేశ్ పవర్ డెవలప్‌మెంట్ బోర్డుతో అదానీ గ్రూప్ 25 ఏళ్లకు అగ్రిమెంట్ చేసుకుంది. ఈ ఒప్పందం కింద ప్లాంట్‌లో ఉత్పత్తి అయ్యే 1496 మెగావాట్ల విద్యుత్‌ను బంగ్లాదేశ్‌కు సరఫరా చేస్తున్నారు. బంగ్లాదేశ్ విద్యుత్ డిమాండ్‌లో ఇది 10 శాతానికి సమానం. 2023 జూన్‌లో ఈ ప్లాంట్‌లో విద్యుత్ ఉత్పత్తి మొదలవగా.. అప్పటినుంచి బంగ్లాదేశ్‌కు సరఫరా చేస్తున్నాయి. ఖర్చులు, ఇతరత్రా కారణాలతో ఈ చెల్లింపులను బంగ్లాదేశ్ ప్రభుత్వం పూర్తి చేయలేకపోయింది. ఈ బకాయిలు ఇప్పుడు దాదాపు 500 మిలియన్ డాలర్లకు చేరుకున్నాయి. దీంతో అదానీ గ్రూప్.. మహమ్మద్ యూనస్ నేతృత్వంలోని బంగ్లా తాత్కాలిక ప్రభుత్వాన్ని హెచ్చరించింది. ఈ పరిస్థితిని ఇలాగే కొనసాగించలేమని పేర్కొంది. అయితే, ప్రస్తుతానికి సరఫరాను నిలిపివేయడం లేదని స్పష్టంచేసింది. తాజా రాజకీయ పరిస్థితుల కారణంగా బంగ్లాదేశ్ ఆర్థికవ్యవస్థ కుదేలైంది. దీంతో ప్రపంచ బ్యాంక్ వంటి ఆర్థికసంస్థల నుంచి యూనస్ ప్రభుత్వం సాయం కోరుతోంది.

# తమలపాకు మొక్కని ఇంట్లో పెంచితే లాభాలేంటి. ఏ దిక్కులో పెంచాలి.!

అమరావతి : తమలపాకు గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. దీని గురించి ప్రతి ఒక్కరికి బాగా తెలుసు. ఈ తమలపాకులు లేనిదే పూజలు మరియు వ్రతాలు పూర్తి కావు. అలాగే తమలపాకు లేకుంటే తాంబూలం కూడా ఇవ్వరు. ఈ తమలపాకులు ఆరోగ్యపరంగా కూడా ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయి. తమలపాకులను తినడం వలన దీర్ఘకాలిక సమస్యల నుండి కూడా బయటపడవచ్చు. ప్రస్తుతం చాలామంది తమలపాకు మొక్కలను ఇంట్లో పెంచుకుంటున్నారు. అయితే వాస్తు ప్రకారం చూసినట్లయితే, కొన్ని మొక్కలను ఇంట్లో అసలు పెంచకూడదు. ఇలా పెంచుకోవడం వలన ఇంట్లో ఎన్నో ఇబ్బందుల్ని ఎదుర్కోవలసి వస్తుంది. అలాగే వాస్తు శాస్త్ర ప్రకారం చూసినట్లయితే కొన్ని మొక్కలను ఇంట్లో పెంచడం వలన ధన లాభం కూడా వస్తుంది. అయితే ఈ తమలపాకుని ఇంట్లో పెంచుకోవటం వలన ఎలాంటి లాభాలు ఉన్నాయి. దీనిని పెంచుకుంటే ఏ దిక్కులో పెంచాలి అనేది ఇప్పుడు మనం తెలుసుకుందాం. డబ్బుకు లోటు ఉండదు : తమలపాకు మొక్కను నాగవల్లి అని కూడా పిలుస్తూ ఉంటారు. హిందూ సంప్రదాయాల ప్రకారం చూస్తే ఈ మొక్కకు ఎంతో విశిష్టత కూడా ఉన్నది. అలాగే ఆయుర్వేదంలో కూడా ఈ తమలపాకు మొక్కలను పలు రకాల వ్యాధులను తగ్గించడంలో ఔషధంగా వాడతారు. అయితే ఈ తమలపాకు చెట్టు ఏ ఇంట్లో ఉంటుందో ఆ ఇంట్లో శనీశ్వరుడు అసలు ఉండడు అనే నానుడు ఉంది. ఈ తమలపాకు మొక్క అనేది ఇంట్లో ఉంటే ఆర్థిక కష్టాలు ఉండవు అని ఇంట్లో డబ్బుకు లోటు ఉండదు అని అంటారు. మీకు సరిగ్గా కలిసి వస్తే పట్టిందల్లా



బంగారు అని కూడా అంటారు. లక్ష్మీదేవి అనుగ్రహం కలుగుతుంది : ఈ తమలపాకు మొక్క ఇంట్లో ఉండడం వలన సాక్షాత్తు లక్ష్మీదేవి మరియు ఆంజనేయస్వామి ఇంట్లో కొలువై ఉన్నట్టే. ఈ మొక్క అనేది వేపుగా చక్కగా పెరిగినట్లయితే అప్పుల బాధలు కూడా ఉండవు అని అంటారు. ఇది మాత్రమే కాకుండా బుధ గ్రహం అనుగ్రహం కూడా కలుగుతుంది అని అంటారు. తూర్పు వైపు ఉంచాలి : ఈ మొక్క అనేది బాగా పెరగాలి అంటే సూర్యరశ్మి బాగా తగిలే చోటు పెట్టాలి. అలా అని మరీ ఎండలో పెట్టిన కూడా మొక్క అనేది మాడిపోతుంది. ఈ మొక్కను బాగా ఎండ తగిలేచోట ఉంచరాదు. అలాగే ఈ మొక్కను తూర్పు వైపు ఉంచితే చాలా మంచిది అంట. కావున తమలపాకు మొక్కని ఎటువంటి డౌట్స్ లేకుండా ఇంట్లో పెంచుకోవచ్చు%

# భారత రాజకీయాల్లో ప్రేమ, గౌరవం లేవ్వు.. విదేశీ గడ్డపై మరోసారి రాహుల్ వ్యాఖ్యలు



వాషింగ్టన్: భారత రాజకీయాల్లో ప్రేమ, గౌరవం, వినయం వంటివి ఇప్పుడు లేవని కాంగ్రెస్ ఎంపీ, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ అన్నారు. అమెరికా పర్యటనలో ఉన్న ఆయన.. టెక్సాస్‌లోని భారత–అమెరికన్ కమ్యూనిటీతో ముచ్చటించారు. ఈ సందర్భంగా భాజపా, ఆర్ఎస్ఎస్‌పై కీలక వ్యాఖ్యలు చేశారు. "భారత్ అంటే ఒకే భావజాలం అని ఆర్ఎస్ఎస్ నమ్ముతుంది. కానీ, భారత్ అంటే భిన్న భావజాలం అని మేం విశ్వసిస్తున్నాం. అమెరికాలో మాదిరిగానే.. అందరికీ ప్రాతినిధ్యం ఉండాలని మేం కోరుకుంటాం. కులం, మతం, భాష, సంప్రదాయాలతో సంబంధం లేకుండా ప్రతిఒక్కరూ కలలు కనేందుకు అర్హులే. కానీ, భారత్‌లో ఇప్పుడా పరిస్థితుల కోసం పోరాడాల్సి వస్తోంది. భారత ప్రధాని (మోదీ) రాజ్యాంగంపై దాడి చేస్తున్నారని మొన్నటి ఎన్నికలతో (2024 సార్వత్రిక ఎన్నికలు) ప్రజలందరికీ అర్థమైంది" అని రాహుల్ విమర్శించారు. "మా రాజకీయ వ్యవస్థలో ప్రేమ, గౌరవం, వినయం వంటివి లేవు. రాజకీయ నాయకులు కులమతాలు, భాషలు, రాష్ట్రాలకు అతీతంగా అందరినీ ప్రేమించాలి. కేవలం శక్తిమంతులనే గాక, భారత్‌ను నిర్మించేందుకు ప్రయత్నించే అందరినీ గౌరవించాలి. వీటన్నిటిని రాజకీయాల్లో తిరిగి తీసుకొచ్చేందుకే నేను నిరంతరం పనిచేస్తున్నా" అని రాహుల్ గాంధీ వెల్లడించారు.

**భాజపా అంటే భయం పోయింది..**

ఈ సందర్భంగా సార్వత్రిక ఎన్నికల్లో భాజపా సొంతంగా మెజార్టీ దాటలేకపోయిన అంశాన్ని రాహుల్ పరోక్షంగా ప్రస్తావిస్తూ ఆ పార్టీపై విమర్శలు గుప్పించారు. "మన సంప్రదాయాలు, భాషలపై భాజపా దాడి చేస్తోందని నాతో చాలా మంది చెప్పారు. ఆ పార్టీ ఎలాంటిదో వారు అర్థం చేసుకున్నారు. భాజపా, ప్రధాని అంటే ఇప్పుడు ఎవరూ భయపడట్లేదని ఎన్నికల ఫలితాలతోనే స్పష్టమైంది. రాజ్యాంగంపై దాడిని తాము ఎన్నటికీ అంగీకరించబోమని ప్రజలు స్పష్టంగా చెప్పారు" అని రాహుల్ అన్నారు. భారత్ జోడో యాత్ర తనను ఎంతగానో మార్చిందని కాంగ్రెస్ ఎంపీ తెలిపారు. "ఆ యాత్ర తర్వాత నా ఆలోచనా విధానం కొత్తకోణంలోకి మారిపోయింది. ప్రజలతో కొత్త బంధాన్ని ఏర్పరిచింది. ఆ యాత్రతో భారత రాజకీయాల్లో ప్రేమ అనే కొత్త అధ్యాయాన్ని తీసుకొచ్చాం" అని రాహుల్ ఈ సందర్భంగా తెలిపారు.

**అందుకే మనకు నిరుద్యోగ సమస్య..**

అంతకుముందు డాలస్‌లోని టెక్సాస్ యూనివర్సిటీలో విద్యార్థులనుద్దేశించి రాహుల్ ప్రసంగించారు. భారత్, అమెరికా సహా కొన్ని పశ్చిమ దేశాలను నిరుద్యోగ సమస్య తీవ్రంగా వేధిస్తోందని, అదే సమయంలో చైనా మాత్రం ఆ ఇబ్బందిని ఎదుర్కోవట్లేదని తెలిపారు. ఉత్పత్తి రంగంలో డ్రాగన్ ఆధిపత్యమే ఇందుకు కారణమన్నారు. తయారీ రంగంపై భారత్ మరింత దృష్టిపెట్టాలన్నారు. కాగా.. గతంలోనూ భారత ప్రజాస్వామ్యం గురించి రాహుల్ విదేశీ గడ్డపై చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపిన సంగతి తెలిసిందే.

# ఉప్పారపల్లిలో ఘనంగా గణపతి నిమజ్జనం



పాండప్ప గ్రామస్తులు పాల్గొన్నారు

అమరాపురం రాయల్ జర్నలిజం: మండల పరిధిలోని ఉప్పారపల్లి గ్రామంలో విద్యా గణపతి యూత్ ఆధ్వర్యంలో స్థానిక బస్టాండ్ ఆవరణంలో నందు ఏర్పాటుచేసిన బొజ్జ గణపయ్యను యువకులు ఉత్సాహంగా పురవీధుల గుండా తిప్పుతూ స్వామిపై పాటలు పాడుతూ నృత్యం చేసిన దృశ్యాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ప్రచార ప్రత యాత్రలో స్వామివారిని ప్రత్యేక అలంకరణ తో అంగరంగ వైభోగంగా డెకరేషన్లతో విగ్రహ మూర్తిని ఏర్పాటు చేసుకొని పురవీధుల గుండా తిప్పారు. అనంతరం హాజరైన గ్రామ ప్రజలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. స్థానిక చెరువు కుంటలో స్వామివారిని నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో ఉప్పరల్లి విద్యా గణపతి యూత్ శివకుమార్, లెజెండ్ సతీష్ కుమార్, రాఘవేంద్ర, హరీష్, అరుణ్ కుమార్, దేవరాజు, అభిషేక్, శివకుమార్, ప్రభాకర్, మల్లేష్ ,సర్పంచ్ ,భాగ్యమ్మ నరసింహా మూర్తి ,

# ఊరందరూ ఒక్కటే – ఊరికి ఒక్కటే గణేష్ మండపం ! ఈ ఐక్యత ఎక్కడో కాదు



అమరావతి : గణేష్ నవరత్రాలు వస్తే వీధి వీధినా.. ఇంకా చెప్పాలంటే.. ప్రతీ లైన్లో గణేష్ మండపాలు వెలుస్తూంటాయి. క్షణం తీరిక లేని జీవితాలు గడిపే పట్టణ ప్రజలు కూడా తీరిక చేసుకుంటారు. అయితే ఇక్కడా వారి మధ్య ఐక్యత ఉండదు. ఒక కాలనీ అసోసియేషన్ లోనే మూడు, నాలుగు గ్రూపులు ఉంటాయి. ఎవరికి వారు ఉత్సవ విగ్రహాలను పెట్టుకుంటారు. ఇక గ్రామాల్లో సంగతి చెప్పాల్సిన పని లేదు. లోకల్ పాలిటిక్స్ గణేష్ నవరాత్రి ఉత్సవాలను డామినేట్ చేస్తాయి. ఒక్కోసారి గొడవలు జరిగిపోతాయి.

**కేశవాపురం గ్రామస్తుల ఐక్యత**

కానీ కొన్ని గ్రామాల ప్రజలు మాత్రం ఎవరూ ఊహించని ఐక్యత చూపిస్తూంటారు. కుమాలు, మతాలు, రాజకీయాలు అన్నింటినీ వదిలేసి.. తమ గ్రామం మొత్తం కొన్ని విషయాల్లో ఏకంగా ఉంటామని నిరూపిస్తూనే ఉంటారు. అలాంటి గ్రామం ఒకటి నల్లగొండ జిల్లాలో ఉంది. మాడ్గుల పల్లి మండలం కేశవాపురం గ్రామం కాస్త పెద్దదే. అన్ని కులాల వారు ఉంటారు. వారు వినాయక చవితి విషయంలో చాలా పక్కాగా ఉంటారు. భిన్నాభిప్రాయాలకు పోరు. రెండో మండపం అనే అంశాన్ని అసలు పట్టించుకోరు. ఊళ్లో ఒకే విగ్రహాన్ని పెట్టుకుంటారు. మండపాన్ని ఏర్పాటు చేస్తారు. అందరికీ పూజలకు అవకాశం కల్పిస్తారు.

**వేరే ఆలోచనే రానివ్వని గ్రామస్తులు**

ఇలా చేయడం ఇదే మొదటి సారి కాదు. గత కొన్నేళ్లుగా వీరు ఈ సంప్రదాయాన్ని పాటిస్తున్నారు. దేవుడు ఒక్కడే అని మత సామరస్యాన్ని పాటించడానికి ఈ విధానం బాగుంటుందని ఇతర మతాల వాళ్లు కూడా ఉత్సాహంగా పాల్గొంటారు. పెద్ద ఎత్తున గ్రామ ప్రజలు ఇందులో పాల్గొనడంతో సందడి ఉంటుంది. వీరి మధ్య చిచ్చు పెట్టి .. గ్రూపులు వచ్చేలా చేసి.. రాజకీయ పబ్బం గడుపుకోడానికి చాలా మంది రాజకీయ నేతలు ప్రయత్నాలు చేస్తూనే ఉన్నారు. ప్రజల్లో చీలిక తెచ్చి ప్రత్యేక మండపాలు పెట్టుకుంటే ఆర్థిక సాయం చేస్తామని ఆఫర్లు కూడా ఇచ్చారు. కానీ గ్రామస్తులు ఎవరూ.. అలాంటి ఆలోచనలు పెట్టుకోలేదు.. అలాంటి ఆఫర్లతో వచ్చిన వారిని ఎంటర్ టెయిన్ చేయలేదు.

**అందరూ ఆదర్శంగా తీసుకోవాల్సిన అవసరం**

కేశవాపురం గ్రామ పంచాయతీ గణేషుడు అందుకే ఐక్యతగా నిలుస్తున్నాడు. నల్లగొండ వ్యాప్తంగా ఈ కేశవాపురం గురించే ఎక్కువగా చర్చ జరుగుతోంది. నిజానికి ఎక్కువ విగ్రహాలు పెట్టడం గొప్ప అని అనుకుంటారు.. కానీ అది అనైక్యతకు నిదర్శనం. గ్రామానికి ఒక్క వినాయకుడ్నిపెట్టుకుని పూజిస్తే.. సరిపోతుందని.. అందరూ ఐక్యంగా సంబరాలు చేసుకున్నట్లుగా ఉంటుందన్న అభిప్రాయాలు వినిపిస్తూ ఉంటాయి. వాటిని కేశవాపురం ప్రజలు నిజమని నిరూపిస్తున్నారు.

# బజాజ్ ఎలక్ట్రానిక్స్ టార్గెట్ గా యూపీఐ మోసాలు.. అదుపులో 13 మంది




హైదరాబాద్ : బజాజ్ ఎలక్ట్రానిక్స్‌ను టార్గెట్ గా యూపీఐ మోసాలపై సైబరాబాద్ డీసీపీ నరసింహ ఉక్కుపాదం మోపారు. పక్కా సమాచారంతో యూపీఐ మోసాలకు పాల్పడుతున్న ముఠాను అదుపులోకి తీసుకున్నారు. నాలుగు కోట్ల రూపాయల మోసాలకు పాల్పడిన రాజస్థాన్ కు చెందిన 13 మంది నిందితులను అదుపులో తీసుకున్నారు. నిందితుల నుండి 1.72 లక్షల నగదు, 50 లక్షల విలువైన ఎలక్ట్రానిక్ వస్తువులు స్వాధీనం చేసుకున్నారు. శంషాబాద్ సిసిఎస్, కేపీహెచ్బీ, మాదాపూర్, నార్సింగి పోలీసులు సంయుక్త ఆపరేషన్ నిర్వహించి నిందితులను పట్టుకున్నామని సైబరాబాద్ డీసీపీ నరసింహ తెలిపారు. హైటెక్ యూపీఐ మోసాలకు పాల్పడుతున్న నిందితులను అదుపులో తీసుకున్నామని తెలిపారు. సైబరాబాద్ డీసీపీ నరసింహ మాట్లాడుతూ.. బజాజ్ ఎలక్ట్రానిక్స్‌ను టార్గెట్గా చేసుకొని యూపీఐ మోసాలకు పాల్పడిన రాజస్థాన్ ముఠాను అదుపులో తీసుకున్నామన్నారు. మూడు కమిషనరేట్లతోపాటు తెలంగాణ వ్యాప్తంగా సుమారు నాలుగు కోట్ల రూపాయల యూపీఐ మోసాలకు ఈ ముఠా పాల్పడుతుంది. బజాజ్ ఎలక్ట్రానిక్స్ పిర్యాదు మేరకు ప్రత్యేక టీం ఏర్పాటు చేసి దర్యాప్తు చేపట్టామని, ముందుగా వస్తువులు కొనడానికి ఎలక్ట్రానిక్స్ షోరూం లోకి రాజస్థానీ ముఠాలోని సభ్యులు వెళ్తారని ఆతరువాత.. విలువైన వస్తువులు కొనుగోలు చేశాక యూపీఐ ద్వారా చెల్లింపులు చేస్తారన్నారు. యూపీఐ ద్వారా చెల్లింపులు చేయడానికి బజాజ్ షోరూమ్ లోని క్యూఆర్ కోడ్‌ను రాజస్థాన్లోని సహచరులకు ఈ ముఠా సభ్యులు పంపుతున్నారని తెలిపారు. ఆ తరువాత అక్కడి నుండి క్యూఆర్ కోడ్ తో రాజస్థాన్లోని సహచర ముఠా సభ్యులు పంపుతున్నారని తెలిపారు. ఎలక్ట్రానిక్ వస్తువులు డెలివరీ అయ్యాక పొరపాటున వేరే ఖాతాకు డబ్బు బదిలీ చేశామంటూ చార్జ్ బ్యాక్ ఆప్షన్ ద్వారా తిరిగి డబ్బు పొందుతున్నారని అన్నారు. రాజస్థాన్ కు చెందిన 20 నుండి 25 ఏళ్ల వయసు ఉన్న యువకులంతా కలిసి ముఠాగా ఏర్పడ్డారని వెల్లడించారు. యూపీఐ మోసాల ద్వారా కొనుగోలు చేసిన ఎలక్ట్రానిక్ వస్తువులను ఇతరులకు అమ్మి ఈ ముఠా సొమ్ము చేసుకుంటుందన్నారు. గత రెండు నెలలుగా 1125 యూపీఐ ట్రాన్సయాక్షన్స్ చేశారన్నారు. ఈ ముఠాకు చెందిన వారిలో హైదరాబాద్ కు చెందిన 13 మందిని పట్టుకున్నామన్నారు. రాజస్థాన్ కు ప్రత్యేక టీమ్ లను పంపిస్తున్నామని తెలిపారు. ఈ క్రైమ్ వెనకాల ఉన్న కింగ్ పిన్ ను పట్టుకుంటామని అన్నారు. ఈ యూపీఐ మోసాల వెనుక ఆర్గనైజ్డ్ క్రైమ్ ఉందని డీసీపి నరసింహ అనుమానం వ్యక్తం చేశారు.

# అమెరికాలో 'నాటునాటు'.. కమలాహారిస్ ప్రచారంలో మన సాంగ్



వాషింగ్టన్: అమెరికాలో ప్రస్తుతం అధ్యక్ష ఎన్నికల ప్రచారం వాడీవేడిగా సాగుతోంది. ప్రపంచదేశాల నుంచి వచ్చి స్థిరపడిన ఓటర్లను ఆకట్టుకునేందుకు అభ్యర్థులు విశ్వప్రయత్నాలు చేస్తున్నారు. భారత మూలాలున్న అధ్యక్ష అభ్యర్థి కమలా హారిస్ ప్రచారంలోనే భారత్‌కు అస్కార్ అవార్డు తెచ్చిపెట్టిన 'నాటునాటు' భాగమైంది. ఆ పాట స్ఫూర్తితో భారత–అమెరికన్ లీడర్ అజయ్ భుటోరియా 'నాచో నాచో' పేరుతో హిందీ గీతాన్ని విడుదల చేశారు. హారిస్ ప్రచార కార్యక్రమ చిత్రాల సమాహారంగా దానిని రూపొందించారు. "నాచో నాచో" కేవలం పాట కాదు. అది ఒక ఉద్యమం. దక్షిణాసియా అమెరికన్ కమ్యూనిటీతో అనుసంధానం కావడమే మా ప్రచార లక్ష్యం. 4.4 మిలియన్ల ఇండియన్ అమెరికన్ ఓటర్లు, 6 మిలియన్ల దక్షిణాసియా ఓటర్లు ఈ ఎన్నికల్లో ఓటు వేయడానికి అర్హులు. 2024 అధ్యక్ష రేసులో కమలా హారిస్‌ను విజయపథాన నడిపించేలా వారి ఓట్లను కూడగట్టడమే మా లక్ష్యం. 2020లో దక్షిణాసియా, ఆఫ్రికన్ అమెరికన్ సంతతికి చెందిన మొదటి మహిళను ఉపాధ్యక్షురాలిగా ఎన్నుకోవడం ద్వారా మనం చరిత్ర సృష్టించాం. ఇప్పుడు ఆమెను తదుపరి ప్రెసిడెంట్‌గా ఎన్నుకునే సమయం వచ్చింది" అని అజయ్ వెల్లడించారు. ఈ ఎన్నికలో కమల గెలిస్తే.. 248 ఏళ్ల అమెరికా చరిత్రలో అధ్యక్ష పీఠాన్ని అధిరోహించిన తొలి మహిళగా ఆమె నిలుస్తారు. సెప్టెంబర్ 10న రిపబ్లికన్ పార్టీ అభ్యర్థి, మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, కమలా హారిస్ మధ్య తొలి డిబేట్ జరగనుంది. ఈ క్రమంలో విడుదలైన సర్వేల్లో అధ్యక్ష పోరులో ఇద్దరి మధ్య పోటీ హోరాహోరీగా ఉంటుందని వెల్లడైంది. తొలుత డెమోక్రాటిక్ పార్టీ తరఫున ప్రస్తుత అధ్యక్షుడు జో బైడెన్ బరిలో ఉన్నారు. అయితే ఆయన ఆరోగ్యంపై వివిధ వర్గాల నుంచి పలు అనుమానాలు వ్యక్తమయ్యాయి. గతంలో బైడెన్–ట్రంప్ టీవీ సంవాదాన్ని ప్రపంచమంతా ఆసక్తిగా గమనించింది. ఈ చర్చలో ఇరువురు నేతలు ఒకరిపై ఒకరు తీవ్రంగా విమర్శలు చేసుకున్నప్పటికీ ట్రంప్‌దే పైచేయిగా అంతా భావించారు.

# ఆ పాస్టర్ విశ్వానికి యజమానట.. 2,000 మంది పోలీసులను మోహరించి అరెస్ట్





అమరావతి : తాను విశ్వానికి యజమానినని.. దేవుడు ఎంచుకొన్న బిడ్డనని ప్రకటించుకొని ఏకంగా ఓ మినీ సామ్రాజ్యం ఏర్పాటుచేసుకొని అరాచకాలకు పాల్పడిన పాస్టర్ అపోలోను ఫిలిప్పీన్స్ ప్రభుత్వం అరెస్ట్ చేసింది. కోర్టు ఆదేశాల మేరకు దావోవ్ నగరంలో దాదాపు 75 ఎకరాల్లో 'ది కింగ్‌డమ్ ఆఫ్ జీసెస్ క్రైస్ట్' పేరిట నిర్మించిన అతడి ప్రాంగణాన్ని దాదాపు 2,000 మంది పోలీసులతో ముట్టడించింది. మరోవైపు అపోలో మద్దతుదారులు ఆ ప్రాంగణం చుట్టూ కవచంలా ఏర్పడి భద్రతా దళాలను అడ్డుకొనేందుకు తీవ్రంగా యత్నించారు. దీంతో పోలీసులు హెలికాప్టర్లను కూడా వాడారు. ఈ ప్రాంగణలో ఒక కాలేజీ, 75,000 సీట్లతో ఓ స్టేడియం, ప్రార్థనా మందిరం సహా 40 భవనాలున్నాయి. అతనికి దాదాపు 70 లక్షల మంది ఫాలోవర్లున్నట్లు అంచనా. దాదాపు రెండు వారాలపాటు ఈ ఆపరేషన్ జరిగింది. అపోలో ఓ బంకర్‌లో దాక్కొన్నట్లు అనుమానించారు. దీంతో గ్రౌండ్ పెనిట్రేటింగ్ రాడార్‌ను కూడా రప్పించి భూమి లోపల ఓ వ్యక్తి ఉన్నట్లు అధికారులు గుర్తించారు. ఆదివారం తాను లొంగిపోతానని అపోలో తన లాయర్ ద్వారా అధికారులకు సమాచారం ఇచ్చాడు. ఆ తర్వాత అన్నట్లే సరెండర్ అయ్యాడు. తన అరెస్టు వెనక దెయ్యం ఉందని అతడు ఈసందర్భంగా వ్యాఖ్యానించాడు. 2021లో అపోలోపై అమెరికాలో డిపార్ట్‌మెంట్ ఆఫ్ జస్టిస్ పలు అభియోగాలను మోపింది. వీటిల్లో పిల్లలను సెక్స్ రాకెట్‌లోకి దింపడం, మోసం, భారీగా నగదు స్మగ్లింగ్ వంటి కేసులు నమోదయ్యాయి. ఫిలిప్పీన్స్ నుంచి అతడు బాలికలు, మహిళలను అమెరికాకు తరలిస్తున్నట్లు ఎఫ్‌బీఐ చెబుతోంది. బోగస్ చారిటీ రూపంలో డబ్బును తరలిస్తున్నట్లు పేర్కొంది. తన వ్యక్తిగత మహిళా సహాయకురాళ్లతో అతడు లైంగిక వాంఛలను తీర్చుకున్నట్లు అభియోగాలున్నాయి. ఫిలిప్పీన్స్ గత అధ్యక్షుడు రోడ్రిగో డ్యూటెర్టోకు అపోలో సన్నిహితుడు. అంతేకాదు.. ఆయనకు ఆధ్యాత్మిక సలహాదారుగా కూడా పనిచేశారు. రోడ్రిగో పదవి నుంచి వైదొలగగానే అపోలోకు కష్టాలు మొదలయ్యాయి.

# తాజా రిపోర్టు దాఖలు చేయాలని సీబీఐని కోరిన సుప్రీం



న్యూఢిల్లీ : ప్రధాన న్యాయమూర్తి డివై చంద్రచూడ్ నేతృత్వంలోని ధర్మాసనం మరియు న్యాయమూర్తులు జెబి పార్దివాలా మరియు మనోజ్ మిశ్రాలతో కూడిన ధర్మాసనం ఈ అంశాన్ని విచారిస్తోంది. కోల్‌కతాలోని ఆర్‌జి కర్ హాస్పిటల్‌లో ట్రైనీ డాక్టర్‌పై హత్యాచారం కేసు దర్యాప్తుపై తాజా రిపోర్ట్‌ను దాఖలు చేయాలని సుప్రీంకోర్టు సోమవారం సిబిఐని ఆదేశించింది. ప్రధాన న్యాయమూర్తి డివై చంద్రచూడ్, "స్టేటస్ రిపోర్ట్ సిబిఐ దాఖలు చేసింది, దర్యాప్తు పురోగతిలో ఉన్నట్లు కనిపిస్తోంది. తాజా స్టేటస్ రిపోర్ట్‌ను దాఖలు చేయాలని సిబిఐని ఆదేశిస్తున్నాము. మంగళవారం దానిని తీసుకుంటాము. సీబీఐ దర్యాప్తుపై మార్గనిర్దేశం చేయడం మాకు ఇష్టం లేదు అని అన్నారు. ఈ కేసుకు సంబంధించి సిబిఐ స్టేటస్ రిపోర్ట్‌ను సమర్పించిన తరువాత, అసహజ మరణ నివేదిక సమయంపై కూడా కోర్టు వివరణ కోరింది. మధ్యాహ్నం 1:47 గంటలకు మరణ ధృవీకరణ పత్రం జారీ చేయబడిందని, పోలీసులు మధ్యాహ్నం 2:55 గంటలకు కేసు నమోదు చేశారని సీనియర్ న్యాయవాది కపిల్ సిబల్ ధర్మాసనానికి తెలియజేశారు. అయితే, సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా రికార్డుల ప్రకారం, రాత్రి 11:30 గంటలకు నివేదికను దాఖలు చేసినట్లు పేర్కొన్నారు. డాక్టర్లు సమ్మె చేయడం వల్లే 23 మంది చనిపోయారని సిబల్ కోర్టుకు నివేదించగా, రాష్ట్ర ఆరోగ్య శాఖ దీనిపై నివేదిక సమర్పించింది. ఆగస్టు 20న జరిగిన విచారణలో సుప్రీంకోర్టు ఈ ఘటనను "భయంకరమైనది"గా అభివర్ణించింది. వైద్యులు, ఇతర ఆరోగ్య సంరక్షకుల కోసం ఒక ప్రోటోకాల్‌ను రూపొందించడానికి 10 మంది సభ్యుల జాతీయ టాస్క్ ఫోర్స్‌ను ఏర్పాటు చేయడంతో సహా పలు ఆదేశాలను జారీ చేసింది. ఆగస్టు 9న కోల్‌కతాలోని RG కర్ మెడికల్ కాలేజీ ఘటన దేశవ్యాప్తంగా నిరసనలకు దారితీసింది, ఇది ఇప్పటికీ కొనసాగుతోంది. కేసు నమోదు చేయడంలో జాప్యం చేసినందుకు కోల్‌కతా పోలీసులను ఆగస్టు 22న కోర్టు మందలించింది. "న్యాయం మరియు వైద్యం" నిలిపివేయబడదని పేర్కొంటూ, నిరసన తెలుపుతున్న వైద్యులను విధుల్లోకి తిరిగి రావాలని కోర్టు విజ్ఞప్తి చేసింది. కలకత్తా హైకోర్టు ఆదేశాల మేరకు కేసు దర్యాప్తును కోల్‌కతా పోలీసుల నుంచి సీబీఐకి బదిలీ చేశారు. ఆర్‌జి కర్ ఆసుపత్రిలో మోహరించిన సెంట్రల్ ఇండస్ట్రియల్ సెక్యూరిటీ ఫోర్స్ (సిఐఎస్ఎఫ్) సిబ్బందికి తగిన ఏర్పాట్లు చేయలేదని , ఇది మమతా బెనర్జీ యొక్క "క్షమించరాని" చర్య అని పేర్కొంటూ సెప్టెంబర్ 3న కేంద్ర ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించింది. సిఐఎస్ఎఫ్‌కు పూర్తిగా సహకరించాలని రాష్ట్ర అధికారులను ఆదేశించాలని కేంద్రం సుప్రీం కోర్టును కోరింది. ఆదేశాన్ని అనుసరించని పక్షంలో రాష్ట్ర ప్రభుత్వ అధికారులపై ధిక్కార చర్యలను ప్రారంభించాలని కోరింది.

# ఆర్బీఐ బంపర్ ఆఫర్.. 25 ఏళ్ల వయసుంటే రూ.10 లక్షలు మీవే..!





అమరావతి : దేశీయ కేంద్ర బ్యాంక్ అయిన రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఓ బంపర్ ఆఫర్ ప్రకటించింది. మీరు ఎలాంటి ఖర్చు చేయకుండానే ఏకంగా రూ.10 లక్షలు గెలుచుకునే సూపర్ అవకాశం కల్పించింది. దానికోసం పెద్దగా కష్టపడాల్సిన అవసరం కూడా లేదు. ఓ చిన్న పని చేస్తే సరిపోతుంది. అసలు విషయం ఏంటంటే.. ఆర్బీఐ 90 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా దేశవ్యాప్తంగా 25 ఏళ్ల లోపు యువతకు క్విజ్ పోటీలు నిర్వహిస్తోంది. ఈ పోటీల్లో గెలుపొందిన వారికి రూ.10 లక్షల ప్రైజ్ మనీ ఇస్తున్నట్లు ప్రకటించింది. దేశ ఆర్థిక వ్యవస్థ, రిజర్వ్ బ్యాంక్ గురించిన అవగాహన, డిజిటల్ లావాదేవీలను ప్రోత్సహించే లక్ష్యంతో ఈ పోటీల్లో ప్రశ్నలు ఉంటాయి. ఇందులో మొత్తం 4 స్టేజ్‌లు ఉంటాయి. మొదట ఆన్‌లైన్ విధానం లో పోటీలు నిర్వహిస్తారు. ఆ తర్వాత అందులో టాప్‌లో వచ్చిన వారికి రాష్ట్ర స్థాయి లో పోటీలు పెడతారు. ఆ తర్వాత జోనల్ స్థాయి లో పోటీల్లో పాల్గొనాల్సి ఉంటుంది. ఆ తర్వాత జాతీయ స్థాయిలో ఫైనల్ ఉంటుంది. నేషనల్ లెవల్‌లో గెలిచిన మొదటి ముగ్గురికి రూ.10 లక్షలు, రూ.8 లక్షలు, రూ.6 లక్షలు ప్రైజ్ మనీ అందస్తారు. అలాగే జోనల్ స్థాయిలో గెలిచిన ముగ్గురికి రూ.5 లక్షలు, రూ.4 లక్షలు, రూ.3 లక్షలు ఇస్తారు. రాష్ట్ర స్థాయిలో 3 స్థానాలకు రూ.2 లక్షలు, రూ.1.5 లక్షలు, రూ.1 లక్ష నగదు బహుమతి ఉంటుంది. సెప్టెంబర్ 19వ తేదీ నుంచి 21వ తేదీ మధ్య ఉదయం 9 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు క్విజ్ పోటీలు జరగనున్న ఈ పరీక్షలు ఇంగ్లీష్, హిందీ భాషల్లో ఉంటాయి. ఈ క్విజ్ పోటీ ల కోసం ఇప్పటికే రిజిస్ట్రేషన్స్ కూడా మొదలైపోయాయి. ఒకవేళ మీరు కూడా 2024, సెప్టెంబర్1వ తేదీ నాటికి 25 ఏళ్ల లోపు వయసువారై ఉండి.. ఏదైనా కాలేజీలో డిగ్రీ చదువుతున్న విద్యార్థులై ఉండి.. మీక్కూడా రూ.10 లక్షలు గెలుచుకోవాలని ఆసక్తి ఉంటే సెప్టెంబర్ 17, 2024 రాత్రి 9 గంటలలోపు ఆన్‌లైన్‌లో రిజిస్టర్ చేసుకోండి. రిజిస్ట్రేషన్ కోసం https://www.rbi90quiz.in వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోండి. దీనికోసం ఎలాంటి రిజిస్ట్రేషన్ ఫీజు చెల్లించాల్సిన అవసరం లేదు.

# ఆడపిల్ల కాదు ఆడపులి.. ఆటోను అమాంతం లేపి తల్లిని కాపాడిన బాలిక



న్యూఢిల్లీ : 'ఆడపిల్ల' అని తక్కువగా అంచనా వేయకూడదు. ఆపద వస్తే 'మహంకాళి'గా మారుతుంది. కళ్ల ముందు ఆపద ఉంటే ఎలాంటి సాహసానికైనా వెనగడుగు వేయదు. ఇక కన్న తల్లికి ఏదైనా జరిగితే ఊరుకుంటుందా?.. క్షణం కూడా ఆలోచించదు. తాజాగా ఓ స్కూల్ విద్యార్థిని తన తల్లిని కాపాడేందుకు.. బోల్తాపడిన ఆటోను అమాంతం పైకి లేపింది. ఇందుకు సంబంధించిన వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. వివరాల ప్రకారం మంగళూరులోని కిన్నిగోళి రామనగర్‌లో ఓ మహిళ ఆవలివైపు ఉన్న తన కుమార్తె కోసం రోడ్డు దాటడానికి ప్రయత్నించింది. తన స్కూటీని పార్క్ చేసిన మహిళ వేగంగా నడుస్తూ రోడ్డు దాటుతోంది. ఆ సమయంలో ఓ ఆటో వచ్చి ఆమెను ఢీకొట్టింది. తల్లిపై ఆటో పడటం చూసిన స్కూల్ విద్యార్థిని మెరుపు వేగంతో పరుగెత్తుకెళ్లింది. తన రెండు చేతులతో ఆటోను అమాంతం లేపి తల్లిని కాపాడుకుంది. ఆ సమయంలో ఆటోలో ఇద్దరు వ్యక్తులు ఉండడం గమనార్హం. తల్లిని కాపాడుకోవాలనే తాపత్రయంలో బాలికకు అంత శక్తి ఎక్కడి నుంచి వచ్చిందో ఆ దేవుడికే తెలియాలి. ఆటో ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన మహిళను స్థానికులు ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం ఆమె ఆరోగ్య పరిస్థితి మెరుగ్గానే ఉందని తెలిసింది. ఈ ఘటనలో ఆటో డ్రైవర్‌తో పాటు అందులోని ప్రయాణికుడికి స్వల్ప గాయాలయ్యాయి. ఈ ప్రమాద దృశ్యాలు రోడ్డు పక్కనే ఉన్న ఓ షాపు సీసీటీవీలో రికార్డయ్యాయి.

# ప్రకాశం బ్యారేజ్ డ్యామేజ్ చేసేందుకు వైసీపీ పడవలు..స్పందించిన అమర్నాథ్



అమరావతి : విజయవాడ ప్రకాశం బ్యారేజ్ బోట్లు గేట్లను ఢీకొన్న ఘటనలో కీలక పరిణామం చోటు చేసుకుంది. బోట్లు గేట్లను ఢీ కొనటానికి కారణమైన ఇద్దరినీ అరెస్ట్ చేశారు విజయవాడ పోలీసులు. ఈ కేసులో ఏ1 గా ఉన్న ఉషాద్రి, ఏ2 గా ఉన్న రామ్మోహన్ ఇద్దరు వైసీపీ నేతలంటూ టీడీపీ ప్రచారం చేస్తోంది. ఈ ఇద్దరినీ అరెస్ట్ చేసిన బెజవాడ పోలీసులు.. విచారణ చేస్తున్నారు. అయితే.. ఈ ప్రచారంపై వైసీపీ పార్టీ నేతలు, మాజీ మంత్రి గుడివాడ అమర్ నాథ్ స్పందించారు. ప్రకాశం బ్యారేజ్ డ్యామేజ్ చేసేందుకు వైసీపీ వాళ్లు పడవలు వదిలారని డైవర్షన్ పాలిటిక్స్ ప్రారంభించారని ఆగ్రహించారు. వరదల్లో ముఖ్యమంత్రి, మంత్రుల విన్యాసాలు చూడలేక పోతున్నామని ఆగ్రహించారు. మ్యాటర్ వీక్ కనుక పబ్లిసిటీ పీక్ లోకి తెచ్చారన్నారు. బోట్ల యజమానులకు వైసీపీ నేత రామ్మోహన్ తో సంబంధాలు ఉన్నట్టు వార్తలు సృష్టిస్తున్నారని ఆగ్రహించారు మాజీ మంత్రి అమర్నాథ్.


# ఐఐటీల్లో చదివినా దిక్కులేదు.. ఇవేం జీతాలు స్వామీ.. ఇలాగైతే ఎట్లా బతుకుతారు?

అమరావతి : ఐఐటీలు.. అత్యుత్తమ చదువులకే కాదు.. అత్యుత్తమ వేతన ప్యాకేజీలకు సైతం కేరాఫ్ అడ్రస్. అయితే వాటిలో చదివిన కొంతమందే టాప్ వేతన ప్యాకేజీలను సొంతం చేసుకుంటున్నారు. చాలామందికి అతి తక్కువ వేతన ప్యాకేజీలే లభిస్తున్నాయి. కానీ టాప్ వేతన ప్యాకేజీలకు అత్యధిక ప్రాచుర్యం లభిస్తుంది. పలు ఐఐటీల్లో కనిష్ఠ వేతనం రూ.6 లక్షల నుంచి రూ.7 లక్షల వరకే ఉంటుంది. టాప్ విద్యాసంస్థల్లో చదివినా వేతన ప్యాకేజీలు అంతంతమాత్రంగానే ఉంటున్నాయి. లేఆఫ్‌లు, ప్రపంచ ఆర్థిక పరిస్థితులు ఐఐటీల్లోని విద్యార్థుల వేతన ప్యాకేజీలపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయి.

**అధిక వేతనంపై ప్రచారం..**

ఇదిలా ఉంటే.. చాలా ఐఐటీలు, కంపెనీలు అధిక వేతన ప్యాకేజీపై విస్తృత ప్రచారం చేస్తున్నాయి. ఫలితంగా చాలా మంది తల్లిదండ్రులు తమ పిల్లలను ఐఐటీల్లో చదివించాలని భావిస్తున్నాయి. కానీ, కనిష్ట వేతన ప్యాకేజీల గురించి ఎవరూ ప్రస్తావించడం లేదు. ప్రచారం చేయడం లేదు. ఇటీవలే తక్కువ ప్యాకేజీలపై వార్తలు వస్తున్నాయి. కనిష్ట వేతనం రూ.7 లక్షలు మించి ఉండడం లేదు. దీంతో ఐఐటీల్లో చదివినా ఏమి ప్రయోజనం అన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది.

**వేతనాల్లో భారీ అంతరం..**



ఐఐటీలో చదివిన వారికి అత్యధిక వేతన ప్యాకేజీలకు కనిష్ఠ వేతన ప్యాకేజీల మధ్య అంతరం భారీగా ఉంటుంది. ఐఐటీ మద్రాస్‌లో 2018-19లో గరిష్ఠ వేతన ప్యాకేజీ రూ.29.28 లక్షలు ఉండగా, 2021-22కు వచ్చేసరికి రూ.41.72 లక్షలకు చేరింది. ఇదే విద్యాసంస్థలో కనిష్ఠ వేతన ప్యాకేజీ రూ.5.4 లక్షల నుంచి రూ.6 లక్షలుగా ఉంది. అలాగే ఐఐటీ ఢిల్లీలో 2023లో అత్యధికంగా నెలకు రూ.4.04 లక్షలు ఉండగా, సగటు వేతనం కేవలం రూ.2.63 లక్షలు ఉంది. కనిష్ఠ వేతనం రూ.10 లక్షలలోపే ఉంది. ఐఐటీ బాంబేలో 22 మంది విద్యార్థులు ఏడాదికి కోటి రూపాయల ప్యాకేజీని సొంతం చేసుకోగా, అతి తక్కువ వేతన ప్యాకేజీ రూ.4 లక్షల నుంచి రూ.6 లక్షలుగా ఉంది.

# రాహుల్ పప్పు కాదు.. వ్యూహకర్త: శామ్ పిట్రోడా



న్యూఢిల్లీ : రాహుల్ గాంధీ పప్పు కాదని.. ఆయన స్పష్టమైన దార్శనికత గల నేత అని ఓవర్సీస్ కాంగ్రెస్ నేత శామ్ పిట్రోడా వ్యాఖ్యానించారు. ఆయన అమెరికాలోని టెక్సాస్‌లో ప్రవాస భారతీయులను ఉద్దేశించి ప్రసంగిస్తున్న సందర్భంగా ఓ ప్రశ్నకు సమాధానంగా స్పందిస్తూ ఈ వ్యాఖ్యలు చేశారు. "ఆయన (రాహుల్ గాంధీ)కు దార్శనికత ఉంది. ఆయన ఇమేజీని దెబ్బతీయడానికి భాజపా రూ.కోట్లు వెచ్చిస్తోంది. మీకో విషయం చెప్పదల్చుకొన్నాను. ఆయన పప్పు కాదు. ఆయన ఉన్నత విద్యావంతుడు. బాగా చదువుతారు. ఏ అంశంపైనైనా లోతుగా ఆలోచించే వ్యూహకర్త. కొన్ని సందర్భాల్లో ఆయన్ను అర్థం చేసుకోవడం అంత తేలిక కాదు" అని పేర్కొన్నారు. రాహుల్‌గాంధీకి విభిన్నమైన అజెండా ఉంది. అది పూర్తిగా అందరినీ మనతో చేర్చుకొంటూ పోవడం. భిన్నత్వాన్ని సెలబ్రేట్ చేసుకోవడం వంటి వాటికి ప్రాధాన్యం ఇస్తుంది. దీనిపై మనం సుదీర్ఘకాలంగా దృష్టిపెట్టిన విషయం తెలిసిందే. ప్రజాస్వామ్యం అంత తేలిక కాదు.. దానికోసం మాలాంటి చాలామంది పనిచేయాల్సి ఉంటుంది. దానిని తేలిగ్గా తీసుకోకూడదు. ఎందుకంటే ప్రజాస్వామ్యాన్ని హైజాక్ చేయడానికి కొందరు సిద్ధంగా ఉంటారు. చాలా దేశాల్లో మనం దీనిని చూస్తూనే ఉన్నాం. మన స్వాతంత్ర సమరయోధులకు ఎటువంటి దేశం కావాలో స్పష్టంగా తెలుసు. గతంలో రాహుల్ ఓ ప్రధాన సమావేశం నిమిత్తం న్యూయార్క్‌ను సందర్శించినప్పుడు చాలామంది ఆయన డల్లాస్‌కు రావాలని డిమాండ్ చేశారు. వచ్చేసారి వస్తానని నాడు ఆయన వారికి హామీ ఇచ్చారు. ఇప్పుడు దానిని నెరవేర్చారు. ఆయన చాలా ఒత్తిడైన షెడ్యూల్‌లో మూడ్రోజుల పర్యటన నిమిత్తం ఇక్కడికి వచ్చారు. దానిలో ఒక రోజు మీకు కేటాయించారు. మిగిలిన రెండ్రోజులు వాషింగ్టన్ డీసీలో ఆయన కార్యక్రమాలుంటాయి" అని శామ్ పిట్రోడా పేర్కొన్నారు. రాహుల్ గాంధీ ప్రస్తుతం అమెరికాలో పర్యటిస్తున్నారు. ఈసందర్భంగా ఆయన పలు కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు.

# తెలుగుదేశం పార్టీలో చేరనున్న శిద్దా రాఘవరావు

అమరావతి : ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో శిద్దా రాఘవరావుకు ఒక ప్రత్యేకత ఉంది. ఆయన వైశ్య సామాజిక వర్గానికి చెందిన వారు. ప్రముఖ గ్రానైట్ వ్యాపారి. ప్రకాశం జిల్లా చీమకుర్తిలో దేవాలయం నిర్మించి పలువురికి ఆదర్శంగా నిలిచారు. దాన ధర్మాలు చేయడంలో కూడా ముందుంటారు. 2014లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చినప్పుడు శిద్దా రాఘవరావు చంద్రబాబు మంత్రివర్గంలో దేవదాయ శాఖ మంత్రిగా పనిచేశారు. వివాద రహితునిగా పేరు తెచ్చుకున్న రాఘవరావు రాజకీయాల్లో ఒకే పార్టీలో రాణించలేకపోయారు. అందుకు వ్యాపార సంబంధాలేనని పలువురు చెప్పుకోవడం విశేషం.

**టిక్కెట్ కోసం ప్రయత్నించి విఫలమై...**

2019లో వైఎస్సార్సీపీ నుంచి దర్శి టిక్కెట్ కోసం ప్రయత్నించి రాఘవరావు విఫలమయ్యారు. వైఎస్ జగన్ మోహన్ రెడ్డి దర్శి టిక్కెట్ ఇచ్చేందుకు నిరాకరించారు. అయితే ఒంగోలు నుంచి పోటీ చేయాలని ఒక దశలో శిద్దాకు జగన్ చూసించారు. అక్కడ మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి ఉండటం వల్ల తాను అక్కడి నుంచి పోటీ చేయలేనని జగన్ కు తేల్చి చెప్పారు. దీంతో జగన్ ఒంగోలు ఎంపిగా పోటీ చేసేందుకు ఆఫర్ ఇచ్చారు. అయితే అందుకు కూడా శిద్దా అంగీకరించలేదు. రాష్ట్ర రాజకీయాలకే పరిమితం అవుతానని, మాగుంట శ్రీనివాసులురెడ్డి టిక్కెట్ కోసం ప్రయత్నిస్తున్నందున ఆయనను కాదని తాను అక్కడి నుంచి పోటీ చేయలేని చెప్పారు. దీంతో 2019లో శిద్దాకు పోటీ చేసే అవకాశం రాలేదు. అప్పట్లోనే తెలుగుదేశం పార్టీ టిక్కెట్ కోసం శిద్దా ప్రయత్నించారు. అయితే ఆయనకు కాకుండా గట్టిపాటి నర్సయ్య కుమార్తె గొట్టిపాటి లక్ష్మికి తెలుగుదేశం పార్టీ దర్శి టిక్కెట్ ఖరారు చేయడంతో శిద్దాకు అవకాశం దక్కలేదు.

**వైఎస్సార్సీపీకి రాజీనామా..**

ఎన్నికలు ముగిన తరువాత వైఎస్సార్సీపీ ఓడిపోవడం, రాజకీయ పరిణామాలు అనూహ్యంగా మారి ఒంగోలులో బాలినేని శ్రీనివాసరెడ్డి కూడా ఓడిపోవడంతో వైఎస్సార్సీపీలో కొనసాగటం మంచిది కాదని భావించిన శిద్దా వైఎస్సార్సీపీకి రాజీనామా చేశారు. అయితే తాను ఏ పార్టీలో చేరాలనుకుంటున్నాననే విషయం మాత్రం ఇప్పటి వరకు ప్రకటించలేదు. ఆదివారం విజయవాడలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడును కలవడం రాజకీయ చర్చకు



దారితీసింది. ఆయనతో పాటు తన సోదరులు ఇరువురూ చంద్రబాబును కలిసి వరద బాధితులకు విరాళం ఇచ్చారు.ల

**టీడీపీలో చేరేందుకు యత్నాలు..**

రాజకీయ పార్టీలు కక్షసాధింపు చర్యలకు పాల్పడుతున్నాయి. బడా వ్యాపారులను తమ పార్టీలోకి రాకుంటే ఆర్థికంగా దెబ్బతీసేందుకు వ్యూహాలు పన్నుతున్నాయి. శిద్దా రాఘవరావు మొదట తెలుగుదేశం పార్టీ కావడం, ఆ తరువాత వైఎస్సార్సీపీలో చేరడం జరిగాయి. ప్రస్తుతం తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉండటంతో శిద్దాకు చంద్రబాబు నాయుడుతో ఉన్న సంబంధంతో తిరిగి టీడీపీలో చేరేందుకు నిర్ణయించినట్లు సమాచారం. వైఎస్సార్సీపీలో టిక్కెట్ దక్కనప్పటి నుంచి టీడీపీలో చేరేందుకు శిద్దా ప్రయత్నాలు చేస్తూనే ఉన్నారు. ఎవరు టీడీపీలో చేరాలన్నా తమ పదవులకు రాజీనామా చేసి రావాలనే షరతు విధించారు. శిద్దాకు ప్రస్తుతం వైఎస్సార్సీపీలో ఎటువంటి పదవులు లేవు. అందువల్ల ఆయనకు వచ్చిని ఇబ్బంది అంటూ ఏమీ లేదు. చంద్రబాబు ఓకే అంటే తెలుగుదేశం పార్టీలో ఉన్నట్లుండి చేరిపోవొచ్చు. ఎందుకంటే వైఎస్సార్సీపీ ప్రాథమిక సభ్యత్వానికి ఇప్పటికే రాజీనామా చేశారు. ప్రస్తుతం రాజకీయాలకు దూరంగా వ్యాపారాలు చేసుకుంటూ ఉన్నారు. విజయవాడ వరద భాదితుల సహాయార్థం ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు పిలుపు మేరకు రూ.50 లక్షలు విరాళం అందించారు శిద్దా.

# పార్టీ మారిన ఎమ్మెల్యేలకు బిగ్ షాక్.. తెలంగాణ హైకోర్టు సంచలన ఆదేశాలు

పార్టీ మారిన ఎమ్మెల్యేలకు తెలంగాణ హైకోర్టు బిగ్ షాకిచ్చింది. ఒక పార్టీలో గెలిచి మరో పార్టీలోకి వెళ్లిన ఎమ్మెల్యేలపై వేటు వేయాలని స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌కు ఆదేశాలు జారీ చేసింది. ఈ మేరకు నాలుగు వారాల గడువు ఇచ్చింది. నాలుగు వారాల్లోగా చర్యలు తీసుకోకపోతే.. సుమోటోగా తీసుకుంటామని పేర్కొన్నారు. కాగా, బీఆర్ఎస్ బీ-ఫామ్ మీద ఎమ్మెల్యేలుగా గెలిచి కాంగ్రెస్‌లోకి ఫిరాయించిన ముగ్గురి పై అనర్హత వేటు వేసేలా స్పీకర్‌ను ఆదేశించాలని కోరుతూ దాఖలైన పిటిషన్లపై వాదనలను ముగించిన హైకోర్టు సోమవారం తీర్పును వెలువరించింది.

# ఫ్యూయల్ ట్యాంకర్-ట్రక్ ఢీకొనడంతో పేలుడు, 48 మంది మృతి, 50 పశువులు సజీవ దహనం

న్యూఢిల్లీ : నైజీరియాలో ఆదివారం ఇంధన ట్యాంకర్ ట్రక్కును ఢీకొనడంతో పేలుడు సంభవించి 48 మంది మరణించారు. ఆ దేశ అత్యవసర సేవల ఏజెన్సీ ఈ సమాచారాన్ని ఇచ్చింది. నైజర్ స్టేట్ ఎమర్జెన్సీ మేనేజ్‌మెంట్ ఏజెన్సీ డైరెక్టర్ జనరల్ అబ్దుల్లాహి బాబా-అరబ్ మాట్లాడుతూ.. ఇంధన ట్యాంకర్ ఉత్తర-మధ్య నైజర్ రాష్ట్రంలోని అగాయ్ ప్రాంతంలో పశువులను కూడా తీసుకువెళుతుందని, దీనివల్ల కనీసం 50 పశువులు సజీవ దహనమయ్యాయని చెప్పారు. ప్రమాద స్థలంలో సహాయక చర్యలు కొనసాగుతున్నాయని బాబా-అరబ్ తెలిపారు. నైజీరియాలో ఇంధన ట్యాంకర్, మరొక ట్రక్కు మధ్య ఢీకొన్నాయి. దాని కారణంగా భారీ పేలుడు సంభవించింది. సమాచారం ప్రకారం ఈ పేలుడులో కనీసం 48 మంది ప్రాణాలు కోల్పోయారు.

**50 పశువులు సజీవ దహనం**

నైజర్ స్టేట్ ఎమర్జెన్సీ మేనేజ్‌మెంట్ ఏజెన్సీ డైరెక్టర్ జనరల్ అబ్దుల్లాహి బాబా-అరబ్ మాట్లాడుతూ ఇంధన ట్యాంకర్ నైజర్ రాష్ట్రం ఉత్తర-మధ్యలోని అగాయ్ ప్రాంతానికి పశువులను తీసుకువెళుతోంది. దీనివల్ల కనీసం 50 పశువులు సజీవ దహనమయ్యాయని చెప్పారు. ఘటనా స్థలంలో సెర్చ్ అండ్ రెస్క్యూ ఆపరేషన్స్ కొనసాగుతున్నాయని బాబా-అరబ్ తెలిపారు.

**ప్రశాంతంగా ఉండాలని ప్రజలకు విజ్ఞ**

బాబా-అరబ్ మొదట 30 మృతదేహాలను వెలికితీసినట్లు ధృవీకరించారు. కాని తరువాత మరో 18 మృతదేహాలను



వెలికితీసినట్లు సమాచారం. మృతులను సామూహికంగా ఖననం చేసినట్లు తెలిపారు. ప్రమాదం తర్వాత ప్రజలలో పెరుగుతున్న ఆగ్రహాన్ని చూసిన నైజర్ గవర్నర్ మహమ్మద్ బాగో ప్రజలు ప్రశాంతంగా ఉండాలని విజ్ఞప్తి చేశారు. జీవిత భద్రత కోసం ట్రాఫిక్ రూల్స్ పాటించాలని అన్నారు.

**ప్రమాదాలు సర్వసాధారణం**

వాస్తవానికి, నైజీరియాలో వస్తువులను రవాణా చేయడానికి సమర్థవంతమైన రైల్వే వ్యవస్థ లేదు. దీని కారణంగా ఆఫ్రికాలోని అత్యధిక జనాభా కలిగిన దేశంలో ప్రాణాంతక ట్రక్కు ప్రమాదాలు సాధారణం అయ్యాయి. నైజీరియాలోని ఫెడరల్ రోడ్ సేఫ్టీ కార్ప్స్ ప్రకారం, 2020లోనే 1531 గ్యాసోలిన్ ట్యాంకర్ ప్రమాదాలు జరిగాయి, 535 మంది మరణించారు. 1142 మంది గాయపడ్డారు.

# విజయలక్ష్మి గుట్టు రట్టు



హైదరాబాద్ : విజయలక్ష్మి గుట్టు రట్టయింది. రాజకీయ నాయకులతో కలిసి ఆమె కబ్జాలు చేస్తున్నట్లు హైడ్రా గుర్తించింది. విజయలక్ష్మీపై అనేక క్రిమినల్ కేసులున్నాయి. ఏడు విల్లాలకు విజయలక్ష్మి బిల్డర్‌గా ఉన్నట్లు హైడ్రా గుర్తించింది. 7 విల్లాలను హైడ్రా ఆదివారం నేల మట్టం చేసింది. అమీన్‌పూర్‌లోని వాణినగర్ చెరువులో అక్రమ నిర్మాణాలు చేసిన మాజీ ఎంఎల్ఎ కాటసాని రాంభూపాల్‌రెడ్డిపై కేసు నమోదైనట్లు తెలిసింది. అక్రమ కట్టడాల కూల్చివేతల సమయంలో అడ్డం పడిన విజయలక్ష్మిపై హైడ్రా అధికారులు కేసు నమోదు చేశారు. విజయలక్ష్మీ మల్లంపేట చెరువులో విల్లాలను నిర్మించినట్లు హైడ్రా అధికారులు వెల్లడించారు. ఇదిలా ఉంది ఆదివారం సాయంత్రం తాను ఎటువంటి అక్రమ కట్టడాలు చేపట్టలేదని, అసలు తనకు హైదరాబాద్‌లో ఎటువంటి బిల్డింగులు లేవని చెప్పుకొచ్చారు. మరోవైపు ఈ వ్యవహారంపై మాజీ ఎంఎల్ఎ స్పందించారు. భూసేకరణలన్నీ చట్టబద్ధమైనవేనని చెప్పారు. తన అభ్యంతరాలను అధికారులకు సమర్పించామని స్పష్టం చేశారు. తాము ఎలాంటి తప్పు చేయలేదని వివరించారు. తన భూములకు సంబంధించిన లేఅవుట్‌ను 1991లోనే హెచ్ఎండిఎ ఆమోదించిందని చెప్పారు. 2015లో కలెక్టర్ నో అబ్జెక్షన్ సర్టిఫికెట్ (ఎన్ఓసీ) జారీ చేశారని కాటసాని వివరించారు.

# పీవోకే ప్రజలారా.. భారత్‌లో చేరండి..! రాజ్‌నాథ్ సింగ్

శ్రీనగర్: జమ్మూకశ్మీర్‌లో అసెంబ్లీ ఎన్నికల ప్రచారం జోరందుకుంది. రామ్‌బన్ నియోజకవర్గంలో ఆదివారం నిర్వహించిన భాజపా ప్రచారంలో కేంద్ర మంత్రి రాజ్‌నాథ్ సింగ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాక్ ఆక్రమిత కశ్మీర్ విషయంలో కీలక వ్యాఖ్యలు చేశారు. పీవోకేవాసులు భారత్‌లో కలిసేందుకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. పాకిస్థాన్ మాదిరి తాము వారిని విదేశీయుల్లా కాకుండా సొంత మనుషుల్లా పరిగణిస్తున్నామని తెలిపారు. "జమ్మూకశ్మీర్‌లో భాజపాకు మద్దతు ఇస్తే.. స్థానికంగా మరిన్ని అభివృద్ధి పనులు చేపడతాం. మాకు పాకిస్థాన్‌తో కలిసి ఉండటం ఇష్టం లేదు.. భారత్‌కు వెళ్తామని పీవోకేలోని ప్రజలూ చెప్పేంత అభివృద్ధి చేస్తాం. పీవోకేను పాక్ ఓ విదేశీ భూభాగంగా పరిగణిస్తోంది. దాయాది దేశంలోని అదనపు సొలిసిటర్ జనరల్ కూడా ఇదే విషయాన్ని ఇటీవల ఓ అఫిడవిట్‌లో పేర్కొన్నారు. అక్కడి ప్రజలను పాకిస్థాన్ విదేశీయులుగా చూస్తోంది. కానీ, భారత్ అలా కాదు. సొంత మనుషుల్లా భావిస్తోంది. మాతో వచ్చి చేరండి" అని రాజ్‌నాథ్ సింగ్ ప్రసంగించారు. ఈ క్రమంలోనే కాంగ్రెస్-నేషనల్ కాన్ఫరెన్స్ పొత్తుపై కేంద్ర మంత్రి విరుచుకుపడ్డారు. భాజపా



ఉన్నంతవరకు జమ్మూకశ్మీర్‌లో ఆర్టికల్ 370 పునరుద్ధరణ అసాధ్యమని స్పష్టం చేశారు. ఆర్టికల్ 370ను రద్దు చేసిన తర్వాత జమ్మూకశ్మీర్ భద్రత పరిస్థితిలో మంచి మార్పు వచ్చిందని తెలిపారు. ఇదిలా ఉండగా.. జమ్మూకశ్మీర్‌లోని 90 అసెంబ్లీ స్థానాలకు మూడు దశల్లో (సెప్టెంబరు 18, 25, అక్టోబరు 1) పోలింగ్ నిర్వహించనున్నారు. 8న ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు.

# సంజీవనిలా పని చేసే పారిజాత చెట్టు.. ఊహించని లాభాలు..



అమరావతి : పారిజాత చెట్టు, పువ్వుల గురించి ప్రత్యేకంగా పరిచయాలు అవసరం లేదు. ఈ చెట్టు గురించి చాలా మందికి తెలిసే ఉంటుంది. ఈ పువ్వుల నుంచి మంచి సువాసన వెదజల్లుతూ ఉంటుంది. పూజలకు ముఖ్యంగా ఈ పువ్వులను ఉపయోగిస్తూ ఉంటారు. అయితే ఈ చెట్టు, పువ్వులతో కేవలం పూజలే కాకుండా.. ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు కూడా ఉన్నాయి. శ్రీ కృష్ణుడు సత్య భామ కోసం పారిజాత వృక్షాన్ని దివి నుంచి భూమికి తీసుకొచ్చాడని పురాణాలు చెబుతూ ఉంటాయి. పారిజాత చెట్టు పువ్వు, ఆకులు, గింజలు వైద్య పరంగా కూడా ఉపయోగించవచ్చు. ఆయుర్వేదంలో ఎన్నో అనారోగ్య సమస్యలను తగ్గించేందుకు ఔషధంగా ఉపయోగిస్తారు. పారిజాత పుష్పం.. ఆకులు.. చెట్టు బెరడుతో ఎన్నో లాభాలు ఉన్నాయి. మరి ఈ పారిజాత పువ్వులతో ఎలాంటి అనారోగ్య సమస్యలకు చెక్ పెట్టొచ్చో ఇప్పుడు తెలుసుకుందాం.

**ఒత్తిడిని తగ్గిస్తుంది:** పారిజాత పువ్వులతో ఒత్తిడి, ఆందోళనను తగ్గించుకోవచ్చు. మానసిక ఒత్తిడిని తగ్గించడంలో సహాయ పడే అరోమా థెరపీ, ఆయుర్వేదంలో ఈ పువ్వులను సహజ నివారణగా పరిగణిస్తున్నారు. కాబట్టి ఈ పూలతో ఒత్తిడిని తగ్గించుకోవచ్చు.

**చుండ్రు తగ్గుతుంది:** చాలా మంది చుండ్రు సమస్యతో బాధ పడుతూ ఉంటారు. ఇలాంటి వారు పారిజాత పువ్వులతో తగ్గించుకోవచ్చు. పారిజాత చెట్టు గింజలను పేస్టులా చేసి తలకు పట్టిస్తే చుండ్రు సమస్య తగ్గి.. జుట్టు సాఫ్ట్‌గా సిల్కీగా తయారవుతుంది.

**గొంతు నొప్పి తగ్గుతుంది:** గొంతు సంబంధిత సమస్యలను నయం చేయడంలో కూడా పారిజాత చెట్టు ఆకులు ఎంతో చక్కగా సహాయ పడతాయి. చెట్టు ఆకులను ఉడకబెట్టి కషాయాల రూపంలో తాగడం వల్ల గొంతు నొప్పి మాత్రమే కాకుండా.. ఇతర శారీరక నొప్పులు కూడా తగ్గుతాయి. కీళ్ల వాపులు, ఆర్థరైటిస్ నొప్పులు కూడా తగ్గుతాయి.

**రోగ నిరోధక శక్తిని పెంచుతుంది:** ఈ చెట్టు ఆకులు లేదా పువ్వులతో టీ తయారు చేసుకుని తాగడం వల్ల శరీరంలో రోగ నిరోధక శక్తి అనేది బాగా పెరుగుతుంది. దీంతో ఇతర అనారోగ్య సమస్యలతో పోరాడే శక్తి లభిస్తుంది.

**సీజనల్ వ్యాధులకు చెక్:** వాతావరణంలో మార్పుల కారణంగా సీజనల్ వ్యాధులు జ్వరం, దగ్గు, జలుబు వంటివి ఎటాక్ చేస్తూ ఉంటాయి.

# Israel Used Protocol That Put Civilians At Risk On October 7

The Israel Defence Forces (IDF) used the 'Hannibal directive' during the Hamas attack on October 7, Haaretz, a leading daily, has reported . This directive allows soldiers to use force to prevent kidnappings, even if it puts the lives of hostages at risk, it said.The Hannibal Directive is a controversial Israeli military policy that orders the use of maximum force to prevent the kidnapping of Israeli soldiers, even if it means risking their lives. The policy allows soldiers to open fire without constraints, targeting not only the abductors but also potential escape routes, including junctions, roads and highways, a former Israeli army soldier told Al Jazeera.The directive was last invoked in 2014 during the Gaza war, resulting in the deaths of dozens of Palestinians and accusations of war crimes. Although the Israeli army denied using the doctrine, it was reportedly revoked in 2016 and used again now.According to the Haaretz report, the protocol was used by the IDF after the October 7 attack at three army facilities, potentially endangering civilians. A message sent to Israel's Gaza division at 11:22 am ordered that "not a single vehicle can return to Gaza," implying that vehicles could be carrying kidnapped civilians or soldiers."Everyone knew by then that such vehicles could be carrying kidnapped civilians or soldiers ... Everyone knew what it meant to not let any vehicles return to Gaza," a source told the Israeli newspaper.While the extent of harm to civilians and soldiers is unknown, soldiers' testimonies and IDF officers suggest it was used widely. The report stated that the Hannibal directive "did not prevent the kidnapping of seven of them [soldiers] or the killing of 15 other spotters, as well as 38 other soldiers".On October 7, Hamas captured dozens of Israelis, including both soldiers and civilians. Many of these captives remain in the group's custody, while others were killed in subsequent Israeli airstrikes on Gaza. According to Israeli authorities, 1,139 people have died in the attacks, with 250 taken captive.Israel's onslaught in Gaza has killed 38,000 people and displaced 1.9 million -- about 90% of the city's population -- since the beginning of the war.

## Japan, Philippines ink defence pact, amid China's aggression

Manila [Philippines], : Japan and the Philippines on Monday signed a bilateral defence agreement to facilitate joint exercises for closer security cooperation, amid China's growing assertion in regional waters.Japanese Foreign Minister Kamikawa Yoko and Phillippines Defence Secretary Gilbert Teodoro Jr. signed the Reciprocal Access Agreement (RAA) treaty documents in the presence of President Ferdinand R Marcos Jr. in a ceremony at Malacann Palace according to reports from state media of the two countries-Philippines News Agency (PNA) and Kyodo.Prior to signing of the new defence deal, President Marcos met with Kamikawa and Japanese Defence Minister Minoru Kihara.Marcos termed the deal as "very important agreement" while Kamikawa said the signing of the RAA is "a great achievement" for the two countries deepening bilateral relations.The agreement, which will come into force after getting ratified by respective legislative bodies of the Philippines and Japan, is expected to ease restrictions on personnel transfers between the Japan Self-Defence Forces and the Philippine military for joint drills and disaster relief operations in each other's country.Once the agreement takes effect, Japan will be able to participate as a full member in the large-scale Balikatan military exercise conducted annually by the Philippines and the United States near the Southeast Asian nation, which the SDF have previously joined in an observer capacity, reported Kyodo.The treaty comes after Japanese Prime Minister Fumio Kishida and Marcos agreed last November to start negotiations.AS per PNA, the Phillippines has inked similar defence pacts with the United States and Australia, while another defence deal is being pursued with France.Similarly, Japan has pacts with Australia and Britain and one with the US called the Status of Forces Agreement.Earlier this year on June 17 Chinese and Philippine sailors clashed near the Second Thomas Shoal about 200 km away from Palawan island.As per Al Jazeera, during that incident, the Chinese forces injured Filipino navy personnel and damaged at least two military boats in the South China Sea. Additionally, the Filipino sailors also accused Chinese coastguards of stealing and damaging their equipment.Meanwhile, later today Kihara and Kamikawa will take part in a "two-plus-two" ministerial security dialogue with Teodoro and Philippine Foreign Secretary Enrique Manalo.In June, this year, the Chief of Staff of the Armed Forces Philippines, General Romeo Brawner ticked off China over repeated confrontations between the Philippines and China in the South China Sea and accused China for "Acting Like Pirates" as per a report in the Al Jazeera Notably, the incidents of confrontations in the South China Sea have been continuing despite an international tribunal ruling its claim to have "no legal basis" in 2016.As China has made expansionist claims over almost the entire South China Sea claiming it to be under the Nine-Dash Line. The same news report also claimed that the country has also build artificial islands and military outposts near the reef.

# Modi breaks long silence on Manipur

Prime Minister Narendra Modi told the Rajya Sabha, in his first remarks in many months on Manipur, that many steps have been taken to improve the situation in the state and efforts are still being made to restore full normalcy.He had for long evaded any mention of Manipur. The President's address to the joint session of parliament also did not mention Manipur. It was perhaps the pressure from parliament and elsewhere, including the critical comments made by RSS chief Mohan Bhagwat, that forced the prime minister to speak about the situation there. Modi expressed satisfaction over the decline of violence in the state, but the ground situation is different from the picture that he sought to present. Bimol Akoijam, MP from Inner Manipur, gave a vivid picture of that in his speech in parliament.Mere words won't do. There is much to be done in Manipur if normalcy is to be restored. Modi said schools have reopened and examinations are being conducted. But many of the schools are 'Schools on Wheels,' run by Vidya Bharati, which make the rounds of relief camps. That is not normal schooling. Over 60,000 people live in relief camps. There can be no normalcy till they return to their homes and rebuild their lives. The state is virtually divided into two regions, and the territories are guarded by armed personnel. The two main communities in the state, the Meiteis and the Kukis, do not enter each other's territory. Vigilantes are active. Arms looted from government armouries are in free circulation. As Bimol Akoijam said in parliament, there are security forces in every sq. km of the state. That too is not a sign of normalcy.Chief Minister Biren Singh has been part of the problem in Manipur. As long as he is in office, no efforts of the state government or the Centre to restore normalcy will be credible and effective. Modi



blamed the Opposition for politicising Manipur. But he himself resorted to politics by blaming unnamed elements for fuelling the fire, and criticising the Congress for imposing President's rule on Manipur many times in the past. That does not answer the questions raised about his government's handling of the present situation. He has belatedly made a statement about the state. He must follow it up with sincere efforts to restore peace and normalcy. He could also make a gesture of his sincerity by visiting the state which he has avoided for over a year.

# Supreme Court convenes, medical exam hearing to begin shortly

While the Supreme Court has convened for hearings. the NEET-UG hearing has not started yet. The pleas are listed as item 31 before the apex court.Tamil Nadu Minister and DMK leader Udhayanidhi Stalin said, "You all have already decided to vote for the DMK... It is the DMK which raised its voice against the NEET exam and now the leaders of the northern states have started opposing it. It is the BJP which is against it (opposing the NEET exam) and the PMK is in alliance with them and is contesting this bypoll, so I ask you all to defeat them in this bypoll."NTA said in its statement, "The NTA is also addressing public grievances regarding the exam conducted for CUET-UG that were received up to June 30. If a grievance is found genuine, the NTA is committed to redoing the exam for these candidates at selected centres any day between July 15 and 19."CJI Chandrachud rapped an advocate appearing on behalf of students in Gujarat seeking not to cancel the NEET examination. CJI said, "Please wait until the matter is called out."The Supreme Court hearing on NEET-UG 2024 begins as the counsel convenes. A counsel mentions a petition filed by 56 students from Gujarat opposing the pleas to re-conduct the NEET-UG exam.A total of 67 students had scored a perfect 720, unprecedented in the NTA's history, with six from a Haryana centre figuring in the list, raising suspicions about irregularities in the examination. It has been alleged that grace



marks contributed to the 67 students sharing the top rank.The Supreme Court hearing on the irregularities in the NEET-UG examination is expected to begin anytime now, by a bench headed by CJI DY Chandrachud.The Medical Counselling Committee (MCC), under the Directorate General of Health Services (DGHS) has not yet notified the counselling schedule of NEET UG and PG courses for the year 2024, leading to a delay in the process.The NTA announced on Sunday that a retest will be conducted for CUET-UG candidates from July 15 to 19 if any grievance raised by them about the conduct of the exam is found correct.Ranging from the cancellation of the exam to the complete retest, the Supreme Court today will hear 38 total petitions filed against the NEET UG 2024 examination today."It is submitted that if the entire examination process is cancelled without there being any tangible factors warranting such actions it would be highly detrimental to the larger public interest involving the academic career of lakhs of students who have attempted the examination fairly without any wrongdoing or even an allegation of wrongdoing," the NTA said.The petitioners against the NEET UG 2024 examination have sought a complete retest, alleging that the widespread paper leak has hurt the sanctity of the examination. Other petitioners have sought the cancellation of the exam altogether.NTA, which is responsible for conducting NEET UG, said that the entirety of the exam was carried out fairly and with due confidentiality without any illegal practices, and the claim of "mass malpractice" during the exam is "completely unfounded, misleading, and lacks any basis".NTA, in its affidavit to the Supreme Court, said, "The cancellation of the entire examination on the basis of the aforesaid factor, would be hugely counterproductive and significantly harmful to the larger public interest, especially to the career prospects of the qualified candidates."Centre told Supreme Court in an affidavit, "It is also submitted that at the same time, in the absence of any proof of any large-scale breach of confidentiality in a pan-India examination, it would not be rational to scrap the entire examination and the results already declared."A Supreme Court bench, comprising Chief Justice D Y Chandrachud and Justices J B Pardiwala and Manoj Misra, will hear a total 38 petitions on the NEET 2024 undergraduate examination today, according to the cause list of the court.

రాయల్ జర్నలిజం
ROYAL JOURNALISM
రాయల్ సినిమా
రాయల్ స్పోర్ట్స్
Dolby ATMOS

# 'పుష్ప 2' కోసం అందాల యానిమల్...!



అల్లు అర్జున్ హీరోగా సుకుమార్ దర్శకత్వంలో రూపొందుతున్న పుష్ప 2 పై అంచనాలు ఆకాశాన్ని తాకేలా పెరుగుతూనే ఉన్నాయి. పుష్ప 1 భారీ విజయాన్ని సొంతం చేసుకోవడంతో పాటు రికార్డ్ స్థాయి వసూళ్లు నమోదు చేసిన నేపథ్యంలో పుష్ప 2 అంతకు మించి అనే స్థాయిలో రూపొందుతోంది. ఫ్యాన్స్ తో పాటు ఇండస్ట్రీ వర్గాల వారు పుష్ప 2 వెయ్యి కోట్ల క్లబ్ లో చేరే అవకాశాలు పుష్కలంగా ఉన్నాయనే అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. అంచనాలకు ఏమాత్రం తగ్గకుండా దర్శకుడు సుకుమార్ కాస్త ఎక్కువ సమయం తీసుకుని పుష్ప 2 ను రూపొందిస్తున్న విషయం తెల్సిందే.పుష్ప 1 లో టాలీవుడ్ స్టార్ హీరోయిన్ సమంత ఊ అంటావా.. అంటూ ఐటెం సాంగ్ ను చేసిన విషయం తెల్సిందే. ఆ పాట కేవలం తెలుగులో మాత్రమే కాకుండా మొత్తం పాన్ ఇండియాలో ట్రెండ్ అయింది. ఆ పాటకు దక్కిన స్పందన వల్ల సినిమా స్థాయి మరింత పెరిగింది, వసూళ్లు కూడా అంతకు మించి అన్నట్లుగా నమోదు అయ్యాయి అనేది కొందరి అభిప్రాయం. ఊ అంటావా... పాటకు ఏమాత్రం తగ్గకుండా పుష్ప 2 ఐటెం సాంగ్ ను ప్లాన్ చేయాల్సిన బాధ్యత సుకుమార్ పై ఉంది. మళ్లీ సమంతతో చేయించాలని చాలా మంది కోరుకున్నా బాలీవుడ్ స్టార్ తో ఐటెం సాంగ్ చేయించబోతున్నారనే వార్తలు వస్తున్నాయి.పుష్ప 2 ఐటెం సాంగ్ ఇప్పటి వరకు షూట్ జరగలేదు. చివరకు షూట్ చేయబోతున్న ఆ పాట లో నటించబోతున్న హీరోయిన్ గురించి గత కొన్ని నెలలుగా పుకార్ల మీద పుకార్లు వస్తూనే ఉన్నాయి. బాలీవుడ్ కు చెందిన పలువురు హీరోయిన్స్ పేర్లను పరిశీలించిన మేకర్స్ చివరకు యానిమల్ బ్యూటీ తృప్తి దిమ్రి పేరును ఖరారు చేసినట్లు వార్తలు వస్తున్నాయి. నిన్న మొన్నటి వరకు జాన్వీ కపూర్ తో ఐటం సాంగ్ చేయించబోతున్నారు అంటూ ప్రచారం జరిగింది. ఎన్టీఆర్, రామ్ చరణ్ లతో బ్యాక్ టు బ్యాక్ సినిమాలు చేస్తున్న జాన్వీ కపూర్ ప్రస్తుతానికి ఐటం సాంగ్ చేసేందుకు నో చెప్పినట్లుగా సమాచారం అందుతోంది.జాన్వీ కపూర్ నో చెప్పడంతో యానిమల్ సినిమాలో తన అందాలతో మెప్పించి, రణబీర్ కపూర్ తో రొమాంటిక్ సన్నివేశాల్లో రెచ్చి పోయిన తృప్తి దిమ్రి తో ఐటెం సాంగ్ చేయించడం ద్వారా బాలీవుడ్ లో కూడా పుష్ప 2 వెయిట్ మరింత పెరిగే అవకాశాలు ఉన్నాయని చిత్ర యూనిట్ సభ్యులు భావిస్తున్నారు. రష్మిక మందన్న హీరోయిన్ గా నటిస్తున్న ఈ సినిమాలో తృప్తి దిమ్రితో ఐటెం సాంగ్ చేయించడం ద్వారా క్రేజ్ మరింత పెరగడం ఖాయం అనే అభిప్రాయం వ్యక్తం అవుతోంది. దేవి శ్రీ ప్రసాద్ మరోసారి కచ్చితంగా ఓ భారీ బ్లాక్ బస్టర్ ఐటెం ట్యూన్ ను ఇచ్చే అవకాశాలు ఉన్నాయి. అయితే మంచి హీరోయిన్ పడితేనే ఊ అంటావా.. స్థాయిలో హిట్ అయ్యే అవకాశాలు ఉన్నాయి. మరి పుష్ప 2 ఐటం సాంగ్ బ్యూటీ ఎవరు అనేది ఎప్పటికి తెలుస్తుందో చూడాలి. ఈ ఏడాది చివర్లో సినిమా విడుదల కాబోతున్న విషయం తెల్సిందే.

# అప్పుడు ఎన్టీఆర్‌తో, ఇప్పుడు ప్రభాస్‌తో సూపర్‌స్టార్..!



ప్రభాస్, ప్రశాంత్ నీల్ కాంబోలో వచ్చిన 'సలార్' బ్లాక్ బస్టర్ విజయాన్ని సొంతం చేసుకుంది. రికార్డ్ స్థాయి వసూళ్లు నమోదు చేసిన సలార్ కి ప్రస్తుతం సీక్వెల్ పనులు జరుగుతున్నాయి. సలార్ పార్ట్ 1 లో ఎన్నో విషయాలను సస్పెన్స్ గా ఉంచడంతో పార్ట్ 2 పై అంచనాలు భారీగా ఉన్నాయి. ఎప్పుడెప్పుడు ఆ ప్రశ్నలకు సమాధానాలు లభిస్తాయా అని అంతా ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఇప్పటికే సలార్ 2 కి సంబంధించిన వర్క్ మొదలైంది. పార్ట్ 1 లో కనిపించిన దాదాపు అందరూ నటీనటులు పార్ట్ 2 లో కనిపించబోతున్నారు.పార్ట్ 2 లో కొందరు స్టార్స్ అదనంగా కనిపించే అవకాశాలు ఉన్నాయనే వార్తలు వస్తున్నాయి. ముఖ్యంగా మలయాళ సూపర్ స్టార్ మోహన్ లాల్ ను సలార్ 2 లో నటింపజేసే ప్రయత్నాలు జరుగుతున్నాయట. ఇటీవలే దర్శకుడు ప్రశాంత్ నీల్ స్వయంగా వెళ్లి మోహన్ లాల్ ను కలిశాడనే పుకార్లు షికార్లు చేస్తున్నాయి. గతంలోనే తెలుగు లో జనతా గ్యారేజ్ చిత్రంలో మోహన్ లాల్ నటించాడు. ఎన్టీఆర్ తో కలిసి నటించిన మోహన్ లాల్ ఇటీవలే మంచు విష్ణు ప్రతిష్టాత్మక మూవీ కన్నప్ప లో నటించేందుకు ఓకే చెప్పాడు. ఇప్పుడు సలార్ 2 లో నటించేందుకు ఆయన గ్రీన్ సిగ్నల్ ఇచ్చే అవకాశాలు ఉన్నాయి.సలార్ 2 లో ఇప్పటికే ప్రభాస్, పృథ్వీరాజ్ సుకుమారన్ తో పాటు జగపతిబాబు, శృతి హాసన్, బాబీ సింహా, శ్రియా రెడ్డి ఇంకా ప్రముఖులు నటిస్తున్నారు. పార్ట్ 2 లో శౌర్యాంగ పర్వం కథను చూపించబోతున్నారు. ఇప్పటి వరకు సలార్ 2 సినిమా షూటింగ్ గురించి మేకర్స్ నుంచి ఎలాంటి అప్‌డేట్ రాలేదు. కానీ ఇటీవల చిత్ర నిర్మాత విజయ్ కిరగందూర్ మాట్లాడుతూ 2025 లో సలార్ 2 ను రిలీజ్ చేస్తామంటూ ప్రకటించాడు. హాలీవుడ్ సూపర్ హిట్ మూవీ గేమ్ ఆఫ్ థ్రోన్స్ స్థాయిలో సలార్ 2 ఉంటుందని ఆయన చాలా నమ్మకంగా చెబుతున్నాడు.ప్రభాస్ కి సలార్ బిగ్గెస్ట్ బ్లాక్ బస్టర్ ను అందించింది. సలార్ 2 అంతకు మించి అన్నట్లుగా ఉండే అవకాశం ఉంది. సలార్ 2 దాదాపుగా రూ.1500 కోట్ల వసూళ్లు నమోదు చేసే అవకాశాలు ఉన్నాయని అప్పుడే ఫ్యాన్స్ ధీమాగా ఉన్నారు. కల్కి 2898 ఏడీ సినిమా భారీ విజయాన్ని సొంతం చేసుకున్న నేపథ్యంలో సలార్ 2 పై అంతకు మించి అన్నట్లుగా అంచనాలు ఉన్నాయి. ప్రస్తుతం మారుతి దర్శకత్వంలో రాజాసాబ్ సినిమాను చేస్తున్న ప్రభాస్ ఆ తర్వాత హను రాఘవపూడి దర్శకత్వంలో ఫౌజీ సినిమాను చేయనున్నాడు. సందీప్ వంగ దర్శకత్వంలో స్పిరిట్ మూవీ చేయబోతున్న విషయం తెల్సిందే.


# కిరణ్ అబ్బవరం 'క'.. రంగంలోకి బిగ్ స్టార్

యువ హీరో కిరణ్ అబ్బవరం నటిస్తున్న తాజా చిత్రం "KA" ఇప్పటికే మంచి అంచనాలను సొంతం చేసుకుంది. పీరియడ్ థ్రిల్లర్ గా వస్తున్న ఈ సినిమా టీజర్, మొదటి పాటతోనే ప్రేక్షకులను ఆకట్టుకుంది. షూటింగ్ కూడా ఫినిష్ అయ్యింది, ప్రస్తుతం పోస్ట్-ప్రొడక్షన్ పనులు వేగంగా జరుగుతుండటంతో సినిమా పై ట్రేడ్ సర్కిల్స్ లో మంచి బజ్ క్రియేట్ అయ్యింది.ఈ చిత్రం టీజర్ మరియు ఒక్క పాట విడుదలైనప్పటికీ, 'క' పై ప్రేక్షకుల్లో మాత్రమే కాదు, నిర్మాతల్లో కూడా ఆసక్తి పెరుగుతోంది. దీనికి కారణం సినిమా కంటెంట్ కు ఉన్న విశ్వసనీయత. నిర్మాత వంశి నందిపాటి ఈ సినిమా తెలుగు డిస్ట్రిబ్యూషన్ హక్కులను మంచి ధరకు సొంతం చేసుకోవడంతో, ఇతర భాషల్లో కూడా హక్కులు కొనుగోలు చేసే పోటీ ప్రారంభమైంది.ఈరోజు ఒక కీలక అప్‌డేట్ తో చిత్రం మళ్లీ వార్తల్లో నిలిచింది.




ప్రముఖ మలయాళ నటుడు దుల్కర్ సల్మాన్ కి చెందిన వే ఫేరర్ ఫిల్మ్స్ ఈ చిత్రాన్ని మలయాళంలో ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయనున్నట్లు అధికారికంగా ప్రకటించారు. ఇది మలయాళ మార్కెట్ లో KA కి బలమైన పునాది అందిస్తుంది.కంటెంట్ పరంగా సక్సెస్ అవడానికి మంచి అవకాశాలు ఉన్న 'క' చిత్రం, పలు భాషల్లో గ్రాండ్ రిలీజ్ కోసం సన్నాహాలు చేస్తోంది. త్వరలోనే సినిమా విడుదల తేదీని కూడా ప్రకటించనున్నారు. ఈ సమయంలో సినిమా ప్రమోషన్స్ కోసం కూడా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. అన్నీ భాషల్లో కూడా ఆడియెన్స్ కు కనెక్ట్ అయ్యేలా ప్రమోషన్స్ చేయనున్నట్లు తెలుస్తోంది."క" చిత్రంలో నయన్ సరికా మరియు తన్వి రామ్ హీరోయిన్లుగా నటిస్తున్నారు. శ్రీ చక్రాస్ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్ పై చింతా గోపాలకృష్ణ రెడ్డి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. చింతా వరలక్ష్మి సమర్పణలో వస్తున్న ఈ చిత్రానికి సుజిత్ మరియు సందీప్ కలిసి దర్శకత్వం వహిస్తున్నారు. గ్రామీణ నేపథ్యం లో సాగే కథాంశంతో ఈ చిత్రం ప్రేక్షకులకు థ్రిల్ ను అందించనుంది. తమిళ, మలయాళ, కన్నడ, తెలుగు భాషల్లో ఈ చిత్రం గ్రాండ్ రిలీజ్ కి సిద్ధమవుతోంది.

# ఏఐ ట్రెండ్.. సూపర్ స్టార్ సినిమాలోనూ



ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ (ఏఐ) చేస్తున్న ఎన్నో అద్భుతాలను ఇప్పుడు చూస్తున్నాం. ఈ టెక్నాలజీని సినీ పరిశ్రమ కూడా బాగానే ఉపయోగించుకుంటోంది. చనిపోయిన దిగ్గజాలకు తెర మీద జీవం తీసుకొచ్చి నటింపజేయడం.. అలాగే పాటలు పాడించడం చేసేస్తున్నారు. దృశ్యాల్లో సహజత్వం తీసుకురావడం కష్టమవుతోంది కానీ.. పాటలు పాడించడం ద్వారా మాత్రం ప్రేక్షకులను మంచి అనుభూతికి గురి చేస్తున్నారు. దీని మీద విమర్శలూ, వివాదాలూ తప్పట్లేదన్నది వేరే విషయం. 'కీడా కోలా'లో ఎస్పీ బాలు వాయిస్‌ను రీక్రియేట్ చేస్తే.. ఇటీవలే రిలీజైన 'గోట్'లో భవతారిణి గొంతుతో పాట పాడించేశారు. ఇప్పుడు సూపర్ స్టార్ రజినీకాంత్ సినిమాలోనూ ఈ ప్రయోగం చేస్తున్నారు. లెజెండరీ సింగర్ మలేషియన్ వాసు గాత్రాన్ని రీక్రియేట్ చేశారు ఈ చిత్రం కోసం.సూపర్ స్టార్ హీరోగా 'వేట్టయాన్' సినిమా తెరకెక్కుతున్న సంగతి తెలిసిందే. దసరా కానుకగా అక్టోబరు 10న రిలీజ్ కానున్న ఈ చిత్రం నుంచి తొలి పాట 'మనసిలాయో' తాలూకు ప్రోమోను తాజాగా రిలీజ్ చేశారు. ఉత్సాహభరితంగా సాగిన ఈ పాట కోసం దివంగత మలేషియన్ వాసు గాత్రాన్ని ఉపయోగించారు. చివరగా 27 ఏళ్ల కిందట రజినీ కోసం ఆయన పాట పాడారు. ఆయన చనిపోయిన తర్వాత ఇన్నేళ్లకు తన వాయిస్‌ను ఏఐ ద్వారా రీక్రియేట్ చేసి రజినీ సినిమాలో పెట్టేస్తున్నాడు అనిరుధ్ రవిచందర్. ప్రోమో చూస్తే పాట మంచి ఉత్సాహభరితంగా సాగేలా కనిపిస్తోంది. తెలుగు సినిమాలకు పాటలు ఇచ్చినపుడు మాత్రం కొంచెం మొక్కుబడిగా ట్యూన్లు ఇస్తాడనే పేరు తెచ్చుకున్న అనిరుధ్.. తమిళంలో మాత్రం ఎప్పటికప్పుడు వైవిధ్యం ప్రదర్శిస్తుంటాడు. 'మనసిలాయో' కూడా ఆ కోవకు చెందిన పాటలాగే కనిపిస్తోంది. 'జై భీమ్' ఫేమ్ జ్ఞానవేల్ రూపొందిస్తున్న 'వేట్టయాన్'లో అమితాబ్ బచ్చన్, ఫాహద్ ఫాజిల్, దగ్గుబాటి రానా ముఖ్య పాత్రలు పోషించడం విశేషం.

# పొట్టి కప్ ఫైనల్.. భారత అభిమానుల ప్రార్థనతోనే

## ఆ బంతి సిక్స్‌గా వెళ్లలేదు: రిషభ్ పంత్



దాదాపు 17 ఏళ్ల తర్వాత రెండోసారి టీ20 ప్రపంచకప్‌ను టీమ్ఇండియా ముద్దాడింది. విండీస్-అమెరికా సంయుక్త ఆతిథ్యంలో పొట్టి కప్ జరిగిన సంగతి తెలిసిందే.ఫైనల్‌లో దక్షిణాఫ్రికాను చిత్తు చేసి భారత్ విశ్వవిజేతగా నిలిచింది. అయితే, తుది పోరులో సఫారీ ఆటగాడు డేవిడ్ మిల్లర్ ఇచ్చిన క్యాచ్‌ను సూర్యకుమార్ యాదవ్ అద్భుతంగా ఒడిసిపట్టాడు. అయితే, బ్యాటర్ వెనకనే ఉన్న రిషభ్ పంత్ మాత్రం తొలుత దానిని సిక్స్‌గానే భావించినట్లు తాజాగా ఓ ఇంటర్వ్యూలో వెల్లడించాడు. అయితే, సూర్య క్యాచ్‌తో సంబరాలు ఆకాశాన్నంటాయని తెలిపాడు. ఇదంతా భారత క్రికెట్ అభిమానుల ప్రార్థనల వల్లే సాధ్యమైందని పంత్ వ్యాఖ్యానించాడు."అంత ఎత్తున గాల్లోకి బంతి లేచినప్పుడు అందరూ బౌండరీ లైన్ దాటేస్తుందని అనుకున్నారు. నాక్కూడా బంతి బ్యాట్‌ను తాకినప్పుడు సిక్స్ వెళ్తుందని భావించా. కానీ, అద్భుతంగా పరుగెత్తుకుంటూ వచ్చిన సూర్యభాయ్ బాల్‌ను ఒడిసి పట్టుకున్నాడు. బంతి బౌండరీ లైన్‌ను తాకలేదు. ఇదంతా భారత అభిమానుల ప్రార్థనల ఫలితమేనని భావిస్తా. వరల్డ్ కప్ విన్నింగ్ జట్టులో ఉండాలనేది ప్రతి క్రికెటర్ కల. రోడ్డు ప్రమాదానికి గురై కోలుకుంటున్న సమయంలో నేను కూడా ప్రపంచకప్ జట్టులో ఉంటే బాగుంటుందని అనుకున్నా. దానికోసం తీవ్రంగా కష్టపడ్డా. నేను కూడా వరల్డ్ కప్‌ను నెగ్గాలని కోరుకున్నా.పెనుప్రమాదం నుంచి బయటపడి వచ్చాక నేరుగా వరల్డ్ కప్‌ను నెగ్గడంతో ఆనందానికి అవధుల్లేవు. ఇప్పుడు నేను వరల్డ్ కప్ గురించి ఎక్కువగా ఆలోచించడం లేదు. ఎవరైనా సరే రెండు లేదా మూడు వారాలు మాత్రమే గుర్తుపెట్టుకుంటారు. ఆ తర్వాత వేరే వాటి గురించి మాట్లాడుతుంటారు. పాత వాటిని పక్కన పెట్టేస్తారు. కానీ, ఆ మధుర క్షణాలు మాత్రం ఎప్పటికీ మనతోనే ఉంటాయి. వాటిని తలుచుకుంటూ తదుపరి లక్ష్యం ఏంటనేది ఆలోచించడం అత్యంత కీలకం. భవిష్యత్తులో సాధించాల్సిన వాటిపై దృష్టిపెట్టాలి" అని పంత్ వెల్లడించాడు.

# ఐపీఎల్.. బ్లాంక్ చెక్కులను వదులుకున్న రాహుల్ ద్రవిడ్..! కారణమిదేనా?




టీమ్ఇండియా మాజీ ప్రధాన కోచ్ రాహుల్ ద్రవిడ్ మళ్లీ ఐపీఎల్‌లోకి ఎంట్రీ ఇస్తున్న సంగతి తెలిసిందే. టీ20 ప్రపంచ కప్‌తో భారత కోచ్‌గా పదవీకాలం పూర్తిచేసుకున్న ద్రవిడ్ ఐపీఎల్‌లో రాజస్థాన్ రాయల్స్ కోచ్‌గా బాధ్యతలు చేపట్టనున్నాడు.రాజస్థాన్ ఫ్రాంఛైజీతో ద్రవిడ్‌కు ప్రత్యేక అనుబంధం ఉంది. 2012-13 మధ్య రెండేళ్ల పాటు కెప్టెన్‌గా ఆ జట్టును నడిపించడమే కాక.. ఆటగాడిగా రిటైరయ్యాక రెండేళ్ల పాటు కోచ్‌గా ఉన్నాడు. ఇప్పుడు మళ్లీ ఆ ఫ్రాంఛైజీలో భాగం కాబోతున్నాడు. టీమ్ఇండియా కోచ్‌గా విజయవంతమైన ద్రవిడ్‌ను మెంటార్ లేదా కోచ్‌గా తీసుకోవాలని చాలా ఫ్రాంఛైజీలు ఆశించాయి. అతను కోచ్‌గా వస్తే బ్లాంక్ చెక్కులను కూడా ఇవ్వడానికి సిద్ధపడినట్లు సమాచారం. కానీ, ద్రవిడ్ వాటిని తిరస్కరించినట్లు తెలుస్తోంది. కష్టకాలంలో రాజస్థాన్ రాయల్స్ తనపై నమ్మకం ఉంచి జట్టులోకి తీసుకున్నందుకు కృతజ్ఞతగా ఇప్పుడు మళ్లీ టీమ్‌కు సేవలందించాలని ద్రవిడ్ ఈ నిర్ణయం తీసుకున్నాడట.ఐపీఎల్ ఆరంభ సీజన్ 2008 నుంచి 2010 వరకు రాహుల్ ద్రవిడ్ ఆర్సీబీకి ఆడాడు. మూడు సీజన్లలో వరుసగా 371, 271, 256 పరుగులు చేశాడు. 2011 సీజన్‌కు ముందు జరిగిన వేలంలో ద్రవిడ్ కోసం ఆర్సీబీ బిడ్ వేయలేదు. ఇతర ఫ్రాంఛైజీలు సైతం అతడిని తీసుకోవడానికి ఆసక్తి చూపలేదు. డబ్బుల విషయం పక్కనపెడితే అన్‌సోల్డ్‌గా మిగిలిపోతే అది ద్రవిడ్‌కు చాలా అవమానకరం. ఈ సమయంలో రాజస్థాన్ రాయల్స్ ద్రవిడ్‌పై నమ్మకం ఉంచి అతడి కోసం బిడ్ వేసింది. రాయల్స్ తరఫున 2011లో 343 పరుగులు చేసిన ద్రవిడ్.. 2012లో కెప్టెన్సీ బాధ్యతలు చేపట్టి 462 రన్స్ చేశాడు. 2013 సీజన్‌లో స్పాట్ ఫిక్సింగ్ కుంభకోణంలో కొంతమంది రాజస్థాన్ ఆటగాళ్లు జీవితకాల నిషేధానికి గురైనప్పటికీ ద్రవిడ్ జట్టును అద్భుతంగా ముందుకు నడిపించాడు. ఆటగాడిగా 471 పరుగులు చేయడంతోపాటు 2008 తర్వాత టీమ్‌ను మొదటిసారిగా ప్లేఆఫ్స్‌కు తీసుకెళ్లాడు. కోచ్‌గా భారత్ టీ20 ప్రపంచకప్ గెలవడంలో కీలకపాత్ర పోషించిన ద్రవిడ్.. వచ్చే సీజన్‌లో రాజస్థాన్ రాయల్స్‌ను ఏ విధంగా ముందుకు నడిపిస్తాడో చూడాలి.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY CHALLA SRIKANTH, PRINTED AT SRINIVASA PRINTERS D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA WEST,(U) VILLAGE, BAPATLA - 522101, GUNTUR DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA -522101 GUNTUR DISTRICT, ANDHRA PRADESH, EDITOR : CHALLA SRIKANTH, RNI : APBIL / 2023 / 86665, CELL: 6281086394 , emil srikanth9550389070@gmail.com